RNI NO : APTEL/2013/54450

# నగరనిజం

అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

www.nagaranijam.com

NN NEWS నగరనిజం


నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

సంపుటి : 12 | సంచిక : 357 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 16 ఆదివారం,మార్చి,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## తెలంగాణకు కృష్ణా జలాల విషయంలో అన్యాయం

# సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం



హైదరాబాద్/నగరనిజం : తెలంగాణకు కృష్ణా జలాల విషయంలో అన్యాయం జరిగేలా చేసిన ప్రధాన కారణం భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అనంతరం, అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు ఆయన అల్లుడు హరీశ్ రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కృష్ణా జలాలను తెలిగ్గా అప్పగించినట్లు ఆయన విమర్శించారు. దీంతో తెలంగాణ రైతాంగానికి శాశ్వతంగా నష్టం వాటిల్లిందని మండిపడ్డారు.

### గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం

శనివారం, గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు విఘాతం కలిగించేలా బీఆర్ఎస్ నేతలు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తమ ప్రభుత్వ విధానాలపై ప్రతిపక్ష నేతలు అనవసరమైన ఆరోపణలు చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని వ్యాఖ్యానించారు.

### కృష్ణా జలాల వివాదం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 811 టీఎంసీలు కృష్ణా జలాలు కేటాయించగా, తెలంగాణకు కేవలం 299 టీఎంసీలే తగిలినట్లు పేర్కొన్నారు. 2015లో ఢిల్లీలో కేంద్ర మంత్రి ఉమాభారతి సమక్షంలో, అప్పటి సీఎం కేసీఆర్, ఏపీ మాజీ సీఎం చంద్రబాబుకు మోకరిల్లి, ఏపీకి 512 టీఎంసీలు వాడుకోవచ్చని ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. 2021లో కేసీఆర్ మరోసారి తెలంగాణ హక్కులను తాకట్టు పెట్టారని విమర్శించారు.

### ఒప్పందాల రీ ఓపెన్, సుప్రీంకోర్టులో పోరాటం

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, ఈ ఒప్పందాలను తిరిగి సమీక్షించేందుకు చర్యలు చేపట్టిందని, తెలంగాణకు 68% కృష్ణా జలాలు రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతాన్ని పరిగణనలోకి తీసుకుంటే, తెలంగాణకు 70% హక్కుగా రావాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు చర్చలు జరుపుతున్నామని వివరించారు. ఇప్పటికే కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)తో పాటు, సుప్రీంకోర్టును ఆశ్రయించినట్లు వెల్లడించారు.

### రాష్ట్ర అభివృద్ధి ఉద్యోగ నియామకాలు

2

## బీసీల సంక్షేమానికి బడ్జెట్‌లో 42 శాతం నిధుల కేటాయింపు కోరిన బీసీ సంఘాలు



హైదరాబాద్, మార్చి 15(నగరనిజం) : రాష్ట్ర బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి 42 శాతం నిధులను కేటాయించాలని బీసీ సంఘాల నాయకులు, మేధావులు డిమాండ్ చేశారు. శనివారం బేగంపేటలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో బీసీ సంఘాల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని కాన్షిరాం జయంతి సందర్భంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, టీపీసీసీ ప్రచార కార్యదర్శి, మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, బీసీ ఉద్యమ నాయకులు ప్రొఫెసర్ మురళి మనోహర్, డీఎస్పీ అధ్యక్షుడు విశారదన్ మహారాజ్, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్, రిటైర్డ్ ఐఏఎస్ చెల్లేటి ప్రభాకర్, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదేళ్లుగా రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు కేటాయించిన నిధుల గురించి రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. బీసీలకు కేటాయించిన నిధులను పూర్తి స్థాయిలో ఖర్చు చేయడం లేదని ఆయన పేర్కొన్నారు.

**సమావేశంలో మూడు ముఖ్యమైన తీర్మానాలను ఆమోదించారు:**

**1. జనాభా ప్రకారం బడ్జెట్‌లో బీసీలకు నిధులు కేటాయింపు.**

**2. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో 42 శాతం బీసీలకు ప్రాధాన్యత.**

**3. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ తరహాలో బీసీ సబ్‌ప్లాన్ అమలు.**

జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బీసీలకు సరైన నిధులు కేటాయిస్తామని చెప్పినప్పటికీ, గతేడాది బడ్జెట్‌లో రూ.20,000 కోట్లు కేటాయించగా, కేవలం రూ.9,200 కోట్లే ఖర్చు చేశారని విమర్శించారు. నిధుల కేటాయింపు విషయంలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లతామని మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చాతుర్వర్ణ బడ్జెట్ అమలు చేస్తున్నప్పుడు, రాష్ట్ర ప్రభుత్వం కుల బడ్జెట్‌ను పాటించాలని డీఎస్పీ అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ అభిప్రాయపడ్డారు. బీసీల హక్కుల కోసం సమష్టిగా కృషి చేయాల్సిన అవసరాన్ని బీసీ మేధావులు హైలైట్ చేశారు.




## బేగంపేట రైల్వే స్టేషన్‌ను మహిళా లోకానికి అంకితం చేయనున్న ప్రధాని మోదీ



హైదరాబాద్, మార్చి 15,(నగరనిజం) : బేగంపేట రైల్వేస్టేషన్ పరిధిలో పనిచేసే సెక్యూరిటీ గార్డు నుంచి ఉన్నతాధికారుల వరకు అందరూ మహిళలేనని, అందుకే ప్రధాని నరేంద్ర మోదీ ఈ స్టేషన్‌ను మహిళాలోకానికి అంకితమివ్వాలని భావిస్తున్నారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన హైదరాబాద్‌లోని బేగంపేట రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులను పరిశీలించారు.

### రూ. 26 కోట్లతో తొలి విడత పనులు

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, ప్రస్తుతం బేగంపేట రైల్వేస్టేషన్‌లో రూ. 26 కోట్లతో తొలి విడత అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, త్వరలోనే రూ. 12 కోట్లతో రెండో విడత పనులు చేపడతామని వెల్లడించారు. స్టేషన్‌ను ఎయిర్‌పోర్ట్‌ను తలపించే విధంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

### తెలంగాణకు రైల్వే బడ్జెట్‌లో భారీ కేటాయింపు

కేంద్ర ప్రభుత్వం తన రైల్వే బడ్జెట్‌లో తెలంగాణకు రూ. 5,337 కోట్లు కేటాయించిందని, ప్రస్తుతం రాష్ట్రంలో రూ. 39 వేల కోట్ల విలువైన ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయని కిషన్ రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా 'కవచ్' రక్షణ వ్యవస్థ అభివృద్ధిలో సికింద్రాబాద్ కేంద్రబిందువుగా నిలుస్తుందని అన్నారు.

### చర్లపల్లికి అధిక రైళ్ల కేటాయింపు

సికింద్రాబాద్, హైదరాబాద్ నుంచి నడిచే కొన్ని రైళ్లను తగ్గించి, చర్లపల్లి జంక్షన్‌కు ఎక్కువ రైళ్లు కేటాయిస్తామని తెలిపారు. చర్లపల్లికి అప్రోచ్ రోడ్ నిర్మాణం చేపట్టాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని గతంలో అనేకసార్లు కోరామని, అయితే ఇప్పటివరకు సీఎం నుంచి ఎలాంటి స్పందన రాలేదని మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు.

### డీలిమిటేషన్‌పై స్పష్టత

డీలిమిటేషన్ కారణంగా లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని తమిళనాడు సీఎం స్టాలిన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. దేశంలో ఎక్కడా లోక్‌సభ స్థానాలు తగ్గే ప్రశక్తే లేదని స్పష్టం చేశారు. స్టాలిన్ హిందీ భాషను అంశంగా తీసుకుని దక్షిణాది ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. తమిళనాడు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఓటు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.

### స్టాలిన్‌పై విమర్శలు

ఇప్పటివరకు తమిళ ప్రజల కోసం స్టాలిన్ ఏమీ చేయలేదని, ఇప్పుడు ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. స్టాలిన్ తమిళ భాష అభివృద్ధి కోసం ఏం చేశారో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్రం ఎవరిపైనా హిందీని బలవంతంగా రుద్దబోదని స్పష్టం చేశారు.

## నాసా-స్పేస్ ఎక్స్ సంయుక్తంగా 'క్రూ-10' మిషన్ ప్రయోగం



ఫ్లోరిడా: అంతరిక్ష ప్రయోగం కోసం రోదసిలోకి వెళ్లి అక్కడి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో చిక్కుకున్న సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్‌లను భూమ్మీదకు తీసుకురావడానికి నాసా-స్పేస్ ఎక్స్ సంయుక్తంగా 'ఫాల్కన్-9' అనే రాకెట్‌ను విజయవంతంగా నింగిలోకి పంపింది. భారత కాలమానం ప్రకారం శనివారం ఉదయం ఈ రాకెట్ ఫ్లోరిడాలోని కెన్నడీ అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయాణం ప్రారంభించింది.

### మిషన్ విశేషాలు

'క్రూ-10' పేరిట నాసా-స్పేస్ ఎక్స్ సంయుక్తంగా నిర్వహించిన ఈ మిషన్ వాస్తవానికి మూడు రోజుల క్రితమే ప్రయాణం చేయాల్సి ఉండగా, కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా ఆలస్యమైంది. ఎట్టకేలకు శనివారం ఉదయం ఈ మిషన్ విజయవంతంగా రోదసిలోకి దూసుకెళ్లింది. ఈ మిషన్‌లో నాసాకు చెందిన వ్యోమగాములు మెక్లెయిన్, నికోల్ అయర్స్, టకుయా ఒనిషి, కిరిల్ పెస్కోవ్ ఐఎస్ఎస్‌కు వెళ్లారు. వీరు సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్‌లను భూమ్మీదకు తీసుకురానున్నారు.

### సాంకేతిక సమస్యలు, భవిష్యత్తు ప్రణాళికలు

బోయింగ్ స్టార్‌లైనర్ ద్వారా అమెరికాకు చెందిన వ్యోమగాములు ఎనిమిది రోజుల పని నిమిత్తం ఐఎస్ఎస్‌కు వెళ్లారు. అయితే, అక్కడ సాంకేతిక సమస్యలు తలెత్తడం వల్ల వారు మరికొంతకాలం అక్కడే ఉండాల్సి వచ్చింది. వీరు ఈ మిషన్ ద్వారా మార్చి 19న భూమ్మీదకు చేరుకునే అవకాశం ఉంది. ఐఎస్ఎస్‌కు 'క్రూ-10' మిషన్ చేరేందుకు దాదాపు 14 గంటల సమయం పట్టనుంది. ఈ ప్రయోగం అంతరిక్ష పరిశోధనలకు, భవిష్యత్ మానవ అంతరిక్ష యాత్రలకు మరింత ప్రోత్సాహకంగా నిలవనుంది.



## మెయిన్ పేజీ తరువాయి

దేశ చరిత్రలో అత్యల్ప కాలంలో 57,924 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత తమదేనని సీఎం అన్నారు. బీఆర్ఎస్ హయాంలో నిరుద్యోగితా శాతం 22.9% ఉండగా, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దానిని 18.1%కి తగ్గించామని వివరించారు. మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ఆ దిశగా అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.

### కేంద్రంతో సంబంధాలపై వివరణ

కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలను కొనసాగించడంలో తప్పేమీ లేదని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఇప్పటివరకు 32 సార్లు ఢిల్లీకి వెళ్లానని, ప్రతిసారి వెళ్తే బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అవసరమైతే 300 సార్లు అయినా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. మూడు సార్లు ప్రధాని మోదీని కలిసి రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టుల కోసం నిధులు కోరానని, ప్రధానిని కలవడం రాజకీయ అంశంగా చూడకూడదని అన్నారు.

### కమీషన్లకే ప్రాధాన్యత ఇచ్చిన కేసీఆర్

కమీషన్ల కోసమే కేసీఆర్ పరితపించారని, జూరాల ప్రాజెక్టులో నీటి విడుదలను 2 టీఎంసీల నుండి 1 టీఎంసీకి తగ్గించారని ఆరోపించారు. 2004లో కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో, పోతిరెడ్డిపాడు హెడ్రెగ్యులేటర్ విస్తరణను ప్రశ్నించకుండా చూస్తూ ఊరుకున్నారని సీఎం నిలదీశారు. అప్పటి కాంగ్రెస్ నేత పీజేఆర్ దీన్ని వ్యతిరేకిస్తుంటే, కేసీఆర్ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. తెలంగాణ రైతుల హక్కులను కాపాడేందుకు తమ ప్రభుత్వం తీవ్రంగా పోరాడుతుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చేసిన ఒప్పందాలను తిరగరాయడం ద్వారా రాష్ట్రానికి న్యాయం చేయాలని, కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు న్యాయమైన వాటా కోసం కేంద్రంతో నిరంతర చర్చలు కొనసాగిస్తున్నామని తెలిపారు.

### కృష్ణా జలాలపై చర్చకు కేసీఆర్ సిద్ధమా?

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో కృష్ణా జలాల అంశం చర్చకు దారితీసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. 2014లో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ నాలుగేళ్లలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తిచేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ, పదేళ్లైనా పూర్తి చేయకపోవడం నల్లగొండ జిల్లాపై జరిగిన అన్యాయమని ఆయన అన్నారు. తాజాగా జరిగిన ఎస్ఎల్‌బీసీ ప్రమాదానికి బీఆర్ఎస్ బాధ్యత వహించాల్సిందని ప్రశ్నించారు.

### కేసీఆర్ సభ నుంచి వెళ్లిపోవడం

కృష్ణా జలాలపై జరిగిన చర్చలో తమ ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సి వస్తుందనే భయంతోనే కేసీఆర్ సభను వీడారని సీఎం రేవంత్ విమర్శించారు. కృష్ణా పరివాహక ప్రాజెక్టుల నిర్మాణంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఎందుకు నిర్లక్ష్యం చూపిందని నిలదీశారు. అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా కేసీఆర్ హాజరైనప్పుడే కృష్ణా జలాలపై సమగ్ర చర్చ జరపాలని తాము సిద్ధంగా ఉన్నామని సీఎం స్పష్టం చేశారు.

### 'మార్చురీ' వ్యాఖ్యలపై వివరణ

తాను కేసీఆర్‌పై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయలేదని, బీఆర్ఎస్ పార్టీ రాజకీయంగా నష్టపోయి, ప్రజాభిమానాన్ని కోల్పోయిందని తన వ్యాఖ్యలకు అర్థమని సీఎం రేవంత్ క్లారిటీ ఇచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ ప్రాధాన్యత తగ్గిపోయిందని వ్యాఖ్యానించారు.

### గవర్నర్ వ్యవస్థపై బీఆర్ఎస్ వైఖరి

రాజ్యాంగ వ్యవస్థల గౌరవాన్ని కాపాడాలని సూచించిన సీఎం రేవంత్, గత ప్రభుత్వం గవర్నర్ తమిళసై సౌందరరాజన్‌ను అవమానించిందని ఆరోపించారు. 2022లో గవర్నర్ ప్రసంగం లేకుండానే బడ్జెట్ ప్రవేశపెట్టిన ఉదంతాన్ని గుర్తుచేశారు.

### రైతుల సమస్యలపై చర్చకు సిద్ధం

రైతుల సమస్యలపై తాను ఎప్పుడైనా చర్చించేందుకు సిద్ధమని సీఎం చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో రైతులకు తగిన మద్దతు లేకపోవడం వల్ల వారు నష్టపోయారని విమర్శించారు. వడ్ల కొనుగోలు విషయంలో తమ ప్రభుత్వం రైతులకు న్యాయం చేసిందని తెలిపారు.

### రాష్ట్ర ప్రభుత్వ అప్పుల వివరణ

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 8.19 లక్షల కోట్ల అప్పు తెలంగాణపై మిగిలిందని సీఎం వెల్లడించారు. తాము చేసిన అప్పు కేవలం రూ. 4 వేల కోట్లు మాత్రమేనని ఆయన వివరించారు.

### దుబాయ్ ఫైల్స్ వివరణ

దుబాయ్‌లో జరిగిన కొన్ని ఆర్థిక లావాదేవీలను త్వరలో బహిర్గతం చేస్తానని సీఎం రేవంత్ హెచ్చరించారు. గతంలో బీఆర్ఎస్ నేతలపై వచ్చిన ఆరోపణలను బయట పెడతానని చెప్పారు.

### సోషల్ మీడియా విమర్శలపై సీఎం కఠిన వ్యాఖ్యలు

సోషల్ మీడియాలో వ్యక్తిగత విమర్శలు పెరుగుతున్నాయని, తన కుటుంబ సభ్యులపై దూషణలు తాను సహించబోనని సీఎం రేవంత్ హెచ్చరించారు. అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# అంగన్వాడి సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

**• ఐసిడిఎస్ కార్యాల సిబ్బందికి వినతి పత్రం అందించిన సిఐటియు నాయకులు**



మహేశ్వరం మార్చ్ 15 (నగరనిజం) :ఈనెల 17, 16 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ల ముందు జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహేశ్వరం మండల్ సిఐటియు కన్వీనర్ ఏర్పుల శేఖర్ కందుకూరు మండల కన్వీనర్ బుట్టి బాలరాజ్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే పీఎం శ్రీ పథకాన్ని మొబైల్ అంగన్వాడి సెంటర్స్ ను వెంటనే రద్దు చేయాలని వారు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని అమలు చేయొద్దని వారు తెలిపారు. అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని వీటి కోసం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తగిన సమయం కేటాయించాలని వారు కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్‌తో విద్యాబోధన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల పాలిట వరం : అదనపు కలెక్టర్ పి.అమరేందర్








నాగర్ కర్నూల్ జిల్లా మార్చి 15 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం): ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ) తో విద్యాబోధన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వరంగా మారనున్నదని నాగర్ కర్నూల్ జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి అమరేందర్ అన్నారు. శనివారం తాడూర్ మండలంలోని ఐతోల్ ఎంపీపీ ఎస్ పాఠశాలల్లో ఏఐతో విద్యా బోధన తరగతులను డిఇఓ రమేష్ కుమార్ తో కలిసి అదనపు కలెక్టర్ పి అమరేందర్ ప్రారంభించారు. విద్యార్థుల అభ్యాసన మరింత ఆకర్షణీయంగా, ఇంట్రాక్టివ్ గా నిర్వహించటానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెరుగ్గా సహకరిస్తుందన్నారు. దీంతో విద్యార్థుల స్థాయిని అంచనా వేస్తూ అందుకు తగినట్లు అభ్యాస కృత్యాలు జనరేట్ చేయడంతో విద్యాభ్యాసం పట్ల పిల్లల్లో మరింత ఉత్సాహం పెంచేలా బోధన చేయవచ్చు అన్నారు. విద్యార్థుల కంప్యూటర్ ల్యాబ్ లోఅదనపు కలెక్టర్ ముచ్చటిస్తూ చిన్నారులకు ఉత్సాహమే ప్రేరణగా ఆధారిత విద్యాబోధనను ప్రారంభించారు. కనుక జిల్ పిల్లలందరూ నిరంతరంగా ప్రతిరోజు కంప్యూటర్ ల్యాబ్ ను వినియోగించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి అన్నారు. తాడూర్ మండలంలోని ప్రాథమిక పాఠశాల ఐతోలు, ప్రాథమిక పాఠశాల మేడిపూర్ పాఠశాలలో ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఏఐ ఆధారిత బోధన లో భాగంగా మండలం నుంచి ఒక ఉపాధ్యాయుని ఏఐ విద్యా బోధనలో శిక్షణకు పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏఐ ఆధారిత విద్య బోధనలో ఉపాధ్యాయుల తీరును సంబంధిత ఎంఈఓ లు పర్యవేక్షిస్తూ కార్యక్రమాన్ని రోజువారీగా సమీక్షించాలని అదనపు కలెక్టర్ పి అమరేందర్ ఆదేశించారు.

### డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ...

ఏఐ బోధన తరగతులు, ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం, కృత్రిమ మేధ ద్వారా తరగతులు నిర్వహించడంతో విద్యార్థుల అభ్యసనంలో విద్యార్థుల విద్యా ప్రగతికి దోహదపడుతుందని డీఈఓ రమేష్ కుమార్ అన్నారు. విద్యార్థుల వ్యక్తిగత అభ్యాసన శైలిని మెరుగుపరచడంలో సహాయపడనుందని,విద్యార్థులకు తక్కువ సమయంలో ఎక్కువ నేర్చుకునే అవకాశం లభిస్తుందని డిఇఓ తెలిపారు.విద్యార్థుల బలహీనతలను గుర్తించి, వారి సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు టీచర్లు ప్రత్యేక శిక్షణ అందించాలని సూచించారు.ఏఐ టెక్నాలజీ సహాయంతో విద్యార్థులు నేర్చుకునే విధానాన్ని టీచర్లు విశ్లేషించి, వారికి తగిన మార్గదర్శకత ఇవ్వాలని కోరారు. విద్యార్థుల హాజరుశాతం కూడా పెరిగే అవకాశం ఉంటుందని, 2025-26 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరిక పెరిగే ఆస్కారం ఉంటుందని డిఇఓ ఈ సందర్భంగా తెలిపారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 13 ప్రాథమిక పాఠశాలలో పైలెట్ ప్రాజెక్టు ద్వారా ఎంపిక చేసి ఏఐ తరగతులను నేడు అటహాసంగా ప్రారంభమైనట్లు డిఇఓ తెలిపారు.అంతకుముందు డిఇఓ రమేష్ కుమార్ మేడి పూర్ ప్రాథమిక పాఠశాలలో ఏఐ తరగతులను ప్రారంభించి విద్యార్థులకు ఏఐ సాంకేతిక పరిజ్ఞానంతో పాఠాలను బోధించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్, తాడూరు మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపేట జిల్లాకు మంచి పేరు తేవాలి

**• పేట జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవింద్ రాజ్**



నారాయణపేట,మార్చి 15, ( నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ సందర్శించి పదో తరగతి విద్యార్థులను వివిధ సబ్జెక్టులకు సంబంధించినటువంటి ప్రశ్నలు అడిగి విద్యార్థులు జవాబులు రాబట్టడం జరిగింది విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందు చేరాలని విద్యార్థులు అందరూ మంచిగాపరీక్షలు రాసి పాఠశాలకు గ్రామానికి జిల్లాకు మంచి పేరు తేవాలని మరియు విద్యార్థులకు పలు సూచనలు సలహాలను విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని తెలియజేయడం జరిగింది పాఠశాల విద్యార్థుల హాజరు ఉపాధ్యాయుల హాజరు మధ్యాహ్న భోజనము వివిధ రికార్డులను పరిశీలించడం జరిగింది మధ్యాహ్న భోజన అధికారి శ్రీ యాదయ్య శెట్టి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి ఉపాధ్యాయులు భాను ప్రకాష్ నరసింహ పాల్గొన్నారు.



# పానగల్ ఉన్నత పాఠశాలలో

## దళిత ఉపాధ్యాయులపై అక్రమ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలి





**• ఎమ్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సందే కార్తీక్ మాదిగ**

వనపర్తి జిల్లా: నగర నిజం (మార్చి 15 ప్రతినిధి ఎర్రమను బాలరాజు )వనపర్తి జిల్లా పానగల్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన సంఘటనలపై వివాదం కొనసాగుతోంది. ఇటీవల జరిగిన వార్షికోత్సవ కార్యక్రమంలో కొన్ని అపోహలు, వక్రీకరణల కారణంగా కొంతమంది ఉపాధ్యాయులపై అన్యాయంగా సస్పెన్షన్ విధించబడిందని విద్యార్థి సంఘాలు, సామాజిక సంస్థలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.

ఈ వివాదంపై ఎమ్ఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సందే కార్తీక్ మాదిగ మాట్లాడుతూ, "పాఠశాలలో జరిగిన సంఘటన వేరు %-% ప్రచారం వేరు. ఉపాధ్యాయుల వాదనలు వినకుండా ఏకపక్షంగా సస్పెన్షన్ విధించడం అన్యాయం" అని పేర్కొన్నారు.

### ఏం జరిగింది?

ఈనెల 5వ తేదీన జరిగిన వార్షికోత్సవ వేడుకల సందర్భంగా, కొంతమంది విద్యార్థులు శాస్త్రబద్ధమైన క్రమశిక్షణకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని ఉపాధ్యాయులు గమనించారు. దీనిపై వారికి క్రమశిక్షణా చర్యలు చేపట్టినట్లు సమాచారం. అయితే, కొంతమంది ఉపాధ్యాయులు తమ స్వంత ప్రయోజనాలకు అనుగుణంగా విద్యార్థి సంఘాలను రంగంలోకి దించి అవాస్తవ ఆరోపణలు, తప్పుడు ప్రచారాలతో వాస్తవాలను వక్రీకరించారని ఆరోపణలు ఉన్నాయి.ఈ నేపథ్యంలో, ఏకపక్ష విచారణ ఆధారంగా టీచర్లను (సస్పెండ్) చేయడాన్ని విద్యార్థి సంఘాలు, సామాజిక ఉద్యమాలు ఖండిస్తున్నాయి. ఈ చర్య వెనుక రాజకీయ కుట్ర కోణాలు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### నిజనిర్ధారణ సంఘం ఏర్పాటు చేయాలి

ఈ వివాదంపై సమగ్ర విచారణ జరిపి, తక్షణమే నిజనిర్ధారణ సంఘం ఏర్పాటు చేయాలని ఎమ్ఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, బీఎస్ఎఫ్ఐ, ధర్మ సమాజ్ పార్టీ నేతలు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల కాల్ డేటాను పరిశీలిస్తే ఎవరు విద్యార్థి సంఘాలను రప్పించారో నిజాలు బయటపడతాయని కూడా వారు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా కార్తీక్ మాదిగ మాట్లాడుతూ, "పండితులు, ఉపాధ్యాయులను లక్ష్యంగా చేసుకుని ఎలాంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం, వారి పరువును దెబ్బతీయడం దుర్మార్గం. పాఠశాలలో ఎప్పుడూ ఫిర్యాదులు లేని, నిబద్ధతతో పనిచేసే ఉపాధ్యాయులను ఇలా లక్ష్యంగా చేసుకోవడం తగదు" అని అన్నారు.

### క్రమశిక్షణ చర్యలు తప్పా?

పాఠశాల ఉత్సవం సందర్భంగా ఆడపిల్లల కోసం ప్రత్యేకమైన గది ఏర్పాటు చేసినప్పటికీ, కొంతమంది విద్యార్థులు వ్యతిరేకంగా ప్రవర్తించడం చూసిన ఉపాధ్యాయులు, వారిని మందలించారని తెలుస్తోంది. కానీ, దీన్ని తమ స్వార్థ ప్రయోజనాల కోసం వక్రీకరించి, ఉపాధ్యాయులపై అసత్య ఆరోపణలు చేయడం దుర్మార్గం అని విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు.

### అక్రమ సస్పెన్షన్ ఎత్తివేయకుంటే ఆందోళన

దళిత ఉపాధ్యాయులను లక్ష్యంగా చేసుకుని, రాజకీయ ప్రయోజనాల కోసం కుట్రపూరితంగా వ్యవహరించడాన్ని తాము సహించబోమని పీడీఎస్‌యూ, బీఎస్ఎఫ్ఐ, ఎమ్ఎస్ఎఫ్, ధర్మ సమాజ్ పార్టీ నాయకులు హెచ్చరించారు. తక్షణమే సస్పెన్షన్ రద్దు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పవన్ కుమార్, బీఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి దాస్, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గంధం లక్ష్మయ్య మాదిగ, మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్, ఎమ్ఆర్‌పీఎస్ మండల అధ్యక్షులు పెరుమాండ్ల రామకృష్ణ, ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్రీను, ఎమ్ఎస్ఎఫ్ నేతలు స్వామి మాదిగ, ఆది ప్రభాస్ మాదిగ, తరుణ్ మాదిగ, వినోద్ మాదిగ, శ్రీను మాదిగ, ధర్మ సమాజ్ పార్టీ నాయకులు అశోక్, బత్తిని రామకృష్ణ, ప్యాట లక్ష్మణ్, ప్యాట జానీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మన్యశ్రీ కాన్సిరాం జయంతి వేడుకలు



నారాయణపేట,మార్చి 15,( నగర నిజం ):బహుజన బాంధవుడు బహుజన నాయకుడు బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడుమాన్యవర్ మాన్యశ్రీ కాన్షిరాం గారి 91వ జయంతి ఘనంగా గుండుమాల్ మండలం అంబేద్కర్ గారి చౌరస్తా లో చేయడం జరిగింది.తెలంగాణ ప్రజా ఉద్యమ నాయకులు గౌరగళ్ళ కృష్ణ మౌర్య మాట్లాడుతూ అంబేద్కర్ గారి ఆలోచన విధానం ను ప్రతి ఇంటికి ప్రతి వ్యక్తి తీసుకెళ్లాలి అని అన్నాడు మరియు నేటి వ్యవస్థ లో పేదలకు సరియైన ఫలాలు అందడం లేదు అని అన్నారు కాబట్టి మరియు యువత,యువకులు రాజ్యాధికారం కోసం ముందుకు రావాలి అదేవిధంగా ఆర్థిక సామాజిక న్యాయం కోసం ప్రశ్నించే విధంగా యువత, యువకులు ముందుకు కదలి రావాలి అని అన్నాడు.మాన్యవర్ మాన్యశ్రీ కాన్షిరాం సాహెబ్ గారూ ప్రతి ఓటరు మేల్కొనాలి ప్రజలకు సరియైన ఫలాలు అందాలి అని అన్నాడు మరియు బీసీ లు ఎస్సి లు ఎస్టీ లు మైనార్టీ లు ఏకం కావాలి అని అన్నాడు కాబట్టి వారి ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలి అని అన్నారు.ఈ కార్యక్రమం లో పిరెంగి శివన్న,కే తిరుమలన్న,బహుజన సమాజ్ పార్టీ నాయకులు యర్ర కృష్ణన్నా, మాలేకాడి అంజి బాబు, తెలంగాణా ప్రజా ఉద్యమ నాయకులు గౌరగళ్ళ కృష్ణ మౌర్య,పిరంగి వెంకట్, కోడిగుడ్ల కృష్ణ. వేపూర్ రామకృష్ణ , సోలాపురం శ్రీను,తోట్ల కృష్ణ, పిరెంగి బాలన్నా, బర్రె దస్తన్న,సిద్దు మాలేకాడి, బర్రె కృష్ణ ,నల్లగాళ్ళ రాధా కృష్ణ, వేపూర్ కృష్ణ, ఎల్లప్పు, అమినికుంట్ల సాయిలన్న,కొమ్ము రాజేష్, కోళ్ళ గోపాల్, లింగానోళ్ళ కిష్టప్ప,కోళ్ళ అంజిలయ్య, కృష్ణ,దాసరి అనంతయ్య, సోలాపురం వెంకట్రాములు, తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 17, 18 న అంగన్వాడీల ధర్నా,వంట వార్పు



నారాయణపేట,మార్చి15, ( నగరనిజం): అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని మార్చి 17, 18 రెండు రోజులపాటు ధర్నా 48 గంటల వంటవార్పు కార్యక్రమం విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం పిలుపునిచ్చారు శనివారం రోజు నారాయణపేట ఐసిడిఎస్ సిడిపిఓ కార్యాలయంలో ఈ విషయమై వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు ఐసిడిఎస్ను నిర్వీర్యం చేసే పీఎం శ్రీ ని మొబైల్ సెంటర్స్ ను ,ఎన్ ఇ పి ని. వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా అంగన్వాడీలకు కనీస వేతనం 18000 అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ననుసరించి అంగన్వాడీలకు గ్రాటివిటీని గుజరాత్ హైకోర్టు తీర్పు మేరకు పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కోసం నా నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు దగ్గర రెండు రోజులపాటు జరిగే వంట వార్పు కు ధర్నా కార్యక్రమంలో నాం నారాయణపేట ప్రాజెక్టులోని అంగన్వాడీ టీచర్లు మినీ టీచర్లు ఎహెల్పార్లు అందరూ పాల్గొంటున్నట్లు సి డి పి ఓ కు ఇచ్చిన వినతి పత్రంలో వారు పేర్కొన్నారు ఈ వినతి పత్రం అందజేసిన వారిలో సుజాత అనిత సుమిత్ర భాగ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

నగరనిజం
16 ఆదివారం,మార్చి,2025

# కాన్షీరాం ఆశయాలు కొనసాగిస్తా

- బహుజన రాజ్య స్థాపనే బీఎస్పీ లక్ష్యం!
- ఆధిపత్య కుల పార్టీల కుట్రలకు బలవుతున్న బహుజన ప్రజలు

కాన్షిరాం గారికి నివాళి అర్పించిన బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్



నారాయణపేట,మార్చి 15, ( నగర నిజం ):బహుజన రాజ్య మాంత్రికుడు,బీఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాన్యవర్ కాన్షిరామ్ గారి ఆశయాలు కొనసాగిస్తామని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ అన్నారు.శనివారం నారాయణ పేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో కాందిరాం జయంతి సందర్భంగా పూల మాల వేసి నివాళి అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో అణగారిన వర్గాలకు అధికారం దక్కకుండా ఆధిపత్య కుల రాజకీయ పార్టీలు నిత్యం బహుజనులను మోసం చేస్తున్నాయని ఆరోపించారు.బహుజనుల బ్రతుకులు మారాలంటే ఆధిపత్య పార్టీలను తరిమికొట్టాలన్నారు. ఆధిపత్య పార్టీల కుట్రలను ఛేదించి అధికారం రుచి చూపించిన బహుజన మాంత్రికుడు కాన్షిరాం గారి ఆశయ సాధనలో బహుజన ప్రజలు నిరంతరం అధికారం కోసం పోరాటం కొనసాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ నారాయణ పేట మండల అధ్యక్షులు దానపొల్ల రమేష్,బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షులు హన్మంతు,బీఎస్పీ నాయకులు అనిల్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

- పేట ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్



నారాయణపేట,మార్చి 15, ( నగర నిజం):మహిళలు,యువతులు,బాలికలు ఆకతాయిల వలన గానీ,మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపిఎస్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, గృహహింసకు గురైన ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు బస్టాండ్ల దగ్గర, గ్రామాలలో, కాలనీలలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు గురైనా, ఉద్యోగ మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని ఎస్పీ తెలిపారు. షీటీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ ద్వారా మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్,వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేరుగా సంప్రదించలేని వారు 8712670398 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

# సెంట్ పీటర్స్ టాలెంట్ స్కూల్లో ఘనంగా కాన్ఫరెన్స్ (ఎస్ఎల్సి). ప్రోగ్రాం





గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , మార్చి, 15,(నగర నిజం) : తూప్రాన్ రోడ్డు గల సెంట్ పీటర్స్ టాలెంట్ స్కూల్లో ఘనంగా విద్యార్థి నేతృత్వంలోని కాన్ఫరెన్స్ (ఎస్ఎల్సి) కార్యక్రమానికి నిర్వహించారు ఈ ముఖ్యఅతిథిగా జానెట్ హాజరై కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఫాదర్ ఫిలిక్స్ ,కరస్పాండెంట్ సేవియర్ వారు మాట్లాడుతూ విద్యార్థులు తన విద్యార్థుల జ్ఞానం మరియు నైపుణ్యాలను ప్రదర్శించే వార్షిక విద్యార్థులనేతృత్వంలోని సమావేశం (ఎస్ ఎల్ సి)ను నిర్వహించి కార్యక్రమంలో సైన్స్ ఎగ్జిబిషన్ మరియు కళలు మరియు చేతిపనుల ప్రదర్శన కూడా చేశారు అన్నారు ప్రారంభించబడిన విద్యార్థుల నేతృత్వంలోని సమావేశం, 1 నుండి 5 వ తరగతి వరకు విద్యార్థులు తమ జ్ఞానం మరియు నైపుణ్యాలను స్వతంత్రంగా ప్రదర్శించడానికి ఒక వేదికను అందిస్తుంది. ప్రతి తరగతి వారి సబ్జెక్టులకు సంబంధించిన అంశాన్ని ఎంచుకుని, వారి ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంతో దానిని ప్రదర్శిస్తుంది. విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, వారి అభ్యాసాన్ని ప్రదర్శించడానికి ఒక వేదికను అందించడం మరియు వారి పిల్లల విద్యా పురోగతిని అర్థం చేసుకోవడంలో తల్లిదండ్రులను నిమగ్నం చేయడం ఈ సమావేశం లక్ష్యం హౌస్ సైన్స్ ఎగ్జిబిషన్ కూడా జరిగింది, దీనిలో పాఠశాలలోని నాలుగు గృహాలు వివిధ శాస్త్రీయ ప్రదర్శనలలో పోటీపడ్డాయి. ఎస్ ఎల్ సి కార్యక్రమంలో తల్లిదండ్రులను ఇటువంటి సమావేశం నిర్వహించడం వల్ల మా పాఠశాల విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, వారి ప్రతిభను ప్రదర్శించడానికి మరియు వారు తమ పాఠశాలలో ఎంత నేర్చుకున్నారో చూపించడానికి ఒక వేదికను అందించడం జరుగుతుంది. ఇది పాఠశాలలో ఏమి జరుగుతుందో తల్లిదండ్రులకు చూపించడానికి అవకాశాన్ని కూడా ఇస్తుంది" అని అన్నారు. తల్లిదండ్రులతో సంభాషించినప్పుడు వారు సమావేశం పట్ల సంతృప్తి చెందారని మరియు విద్యార్థులు చురుకుగా పాల్గొనడం చూసి చాలా సంతోషంగా ఉన్నారని మేము తెలుసుకోగలిగాము .శనివారం, పాఠశాల ప్రాంగణం విద్యార్థులు మరియు ఆసక్తిగల తల్లిదండ్రులతో నిండిపోయింది, విద్యార్థుల నేతృత్వంలోని సమావేశం మరియు ప్రదర్శనను వీక్షించడానికి వచ్చారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఫాదర్ ఫిలిక్స్ ,కరస్పాండెంట్ సేవియర్ ఉపాధ్యాయులు యాజమాన్యం మరియు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# జగదీష్ రెడ్డి శాసన సభ్యత్వ రద్దు చేయండి

- రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్ ను దూషించడం సిగ్గుచేటు
- కాంగ్రెస్ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సభ్యత్వ రద్దు మరిచిన కేటీఆర్
- దళిత సమాజానికి మాజీ సీఎం కేసీఆర్ క్షమాపణ చెప్పాలి
- డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , మార్చి, 15,(నగర నిజం): టిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడం కాకుండా ఆయన శాసన సభ్యత్వాన్ని రద్దు చేయాలని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన మీడియాతో మీడియాతో మాట్లాడారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆమరణ దీక్ష చేస్తాననడం దయ్యాలు వేదాలు వల్లించడమే అవుతుందని ఎద్దేవా చేశారు. అయితే గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే సంపత్ కుమార్, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శాసన సభ్యత్వాలను రద్దు చేసిన విషయాన్ని కేసిఆర్, కేటీఆర్, హరీష్ రావులు గుర్తుకు తెచ్చుకోవాలని విమర్శించారు. రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్ ను అగౌరవపరచడం సిగ్గుచేటు కాగా, ఆయనకు క్షమాపణ చెప్పాల్సింది పోయి ఆందోళనల పేరిట రోడ్డున పడడం తగదని నిలదీశారు. ముఖ్యంగా దళితులంటే కెసిఆర్ కుటుంబానికి గిట్టదని, నాడు దళితుడిని సీఎం చేస్తానని చెప్పిన కేసీఆర్ తానే సీఎం పదవిలో కూర్చున్న విషయాన్ని గుర్తు చేశారు. అంతేకాకుండా అప్పటి మంత్రి రాజయ్యను ఎలాంటి కారణం లేకుండా మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసి దళిత సమాజాన్ని కించపరిచినట్లు తెలిపారు. అసెంబ్లీలో జరిగిన సంఘటనలకు బాధ్యత వహించి కెసిఆర్ తన ఎమ్మెల్యేలను మందలించాల్సింది పోయి మౌనంగా ఉండడంలో అంతర్యమేమిటని నిలదీశారు. ఉద్యమ కాలం నుండి ఆ పార్టీలో దళితులకు అవమానమే జరగగా, ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీకి దళితుల పట్ల ఉన్న ప్రేమను ప్రజలు, దళిత సమాజం అర్థం చేసుకోవాలని వివరించారు.

# మెదక్ జిల్లా కేంద్రంలో రాందాస్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 2.వ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి

- మాదిగలను నమ్మించి మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ఆరోపిస్తూ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి



(హావేళ్ళి ఘణపూర్ మండలం// మెదక్ నగర నిజం ప్రతినిధి) మార్చి 15. స్థానిక మెదక్ పట్టణంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎమ్మార్పీఎస్,ఎంయస్పి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది ఈ దీక్ష నేటికీ రెండవ రోజు చేరుకోగా ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు మాసాయిపేట. యాదగిరి జిల్లా అధ్యక్షుడు చెట్లపల్లి యాదగిరి మెదక్ జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులు. అస్తారు గళ్ళ బాలరాజు అధ్యక్షులు వెన్నెల సుధాకర్ జిల్లా అధికార ప్రతినిధి ఎమ్మార్పీఎస్. జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల పరమేష్ మాసాయిపేట మండల అధ్యక్షులు కార్యదర్శులు ప్రభాకర్ బిక్షపతి భాస్కర్ నాయకులు మొగిలి గుండ్ల శంకర్ మాదిగ సీనియర్ నాయకులు కొమ్ముశేకులు దండోల సామేలు మెదక్ పట్టణ ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభాకర్ దేవేందర్ ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సంపత్ కుమార్ ఉసనగళ్ళ మురళి మహాజన సోషలిస్టు పార్టీ అధ్యక్షులు హాజరై దీక్ష ప్రారంభించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మాదిగలను నమ్మించి ఒకపక్క ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా ఉంటున్నామని మాయమాటలు చెబుతూ మరోపక్క వర్గీకరణ లేకుండా ఉద్యోగ నియామకాలను చేయడం సిగ్గుచేటు మొన్న డిఎస్సీ ఫలితాలలో ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకువచ్చి మాదిగలకు న్యాయం చేస్తానని అసెంబ్లీ సాక్షిగా మాట ఇచ్చి మోసం చేయడం జరిగింది ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణనను అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు పెడతామని చెప్పుతూనే డిఎస్సీ మరియు ప్రస్తుతం గ్రూప్ 1,గ్రూప్ 2 గ్రూప్ 3 ఉద్యోగాల ఫలితాలను విడుదల చేసి మాదిగ మరియు ఉప కులాల ప్రజలకు తీవ్ర అన్యాయానికి గురి చేశారని మండిపడ్డారు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను మూడు గ్రూపులుగా కాకుండా నాలుగు గ్రూపులు (ఎబిసిడి) గా వర్గీకరణ చేసి జనాభా తమాషా ప్రకారం బిల్లు పెట్టాలని మరియు మాదిగలకు మంత్రి పదవులు రెండు ఇవ్వాలని తెలంగాణ టిఎస్పిఎస్ చైర్మన్ను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తూ బిల్లు పెట్టేంతవరకు దీక్షలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# ' అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు '

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి
- నూతనంగా 755 మందికి రేషన్ కార్డుల మంజూరు



ఇబ్రహీంపట్నం, మార్చి 15 ( నగరనిజం ) : అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు శనివారం మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామానికి చెందిన లబ్దిదారులకు నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను శనివారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... మండలంలో 755 మందికి రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని, త్వరలోనే దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి వస్తాయని తెలిపారు. గతంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క పేద కుటుంబానికి రేషన్ కార్డులు, ఇండ్లు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన అన్ని పథకాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతుందని అన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. పేదల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మాజీ సర్పంచ్ అనంగళ్ల యాదయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహా, బుట్టి కృష్ణ, కంబాలపల్లి బుగ్గరాములు, మార లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు రావుల భాషయ్య, దాసరమోని రమేష్, నాయకులు గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్, అంతటి రాజు గౌడ్, వస్పరి కుమార్, భాస్కర్, రైనా పాండాల, శ్రీనివాస్, ఎండి అశ్రఫ్, తదితరులు పాల్గొన్నారు.

# త్రిశక్తి ఆలయానికి 25 వేల రూపాయలు విరాళం అందజేసిన 2004-2005 ఎస్.ఎస్.సి బ్యాచ్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, మార్చి, 15,(నగర నిజం): మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ ముదిరాజ్ సంఘం త్రిశక్తి ఆలయానికి 25 వేల రూపాయలు విరాళం అందజేసిన ప్రజ్ఞాపూర్ హై స్కూల్ 2004-2005 ఎస్ ఎస్ సి బ్యాచ్ స్నేహితులందరూ కలిసి ఇవ్వడం జరిగింది. వారిని ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రసాద్, మల్లేశం ,లింగం యాదవ్, రాజు, శ్రీరామ్ కృష్ణ ,కదుల్ల దేవేందర్, ఎల్ల శ్రీనివాస్, కదుల్ల ఎల్లేశం, కదుల్ల వెంకటయ్య, బోయిని కుమార్, శ్రీరామ్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# త్రీ శక్తి ఆలయానికి విరాళం అందజేసిన ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రొట్టెల శ్రీనివాస్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, మార్చి ,15,(నగర నిజం): మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ చెందిన త్రిశక్తి మహంకాళి , పెద్దమ్మ ,నల్ల పోచమ్మ, ఆలయానికి ఆర్థిక సహాయం అందించినందుకు గాను ముదిరాజ్ సంఘం కార్యవర్గం ఆలయ కమిటీ తరపున సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కదుల్ల దేవేందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కదుల్ల ఎల్లేశం ముదిరాజ్, కోశాధికారి శ్రీరామ్. కృష్ణ ముదిరాజ్ సంయుక్త కార్యదర్శి ఎల్ల. శ్రీనివాస్ ముదిరాజ్, బెదరమైన మల్లేశం,బెదరమైన బిక్షపతి, భాస్కర్, మల్లేశం, రాజు, కాటు ఐలయ్య, కరుణాకర్, గుర్రాల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల బిక్షాటన



నారాయణపేట,మార్చి15, ( నగర నిజం):గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు లేక నారాయణపేట లో బిక్షాటన చేస్తున్న కార్మికులు అనంతరం తాసిల్దార్, ఎంపీడీవో కార్యాలయల ముందు ధర్నా జూనియర్ అసిస్టెంట్, గిర్దవారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి బి.నర్సిములు జిల్లా ఉపాధ్యక్షులు ఏ నరసింహ మాట్లాడుతూనారాయణపేట జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల నాలుగు నెలల పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు, రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించిన ఫలితంగా డిసెంబర్ లో 139 కోట్లు విడుదల చేయగా కొన్ని నెలలకే సరిపోగా మళ్లీ యధావిధిగా రెండు మూడు నెలలుగా పెంటింగ్ లో మిగిలిపోయి, గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లకు ఇచ్చేది 9500 రూపాయలు. అది కూడా నెల నెల ఇవ్వకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పాలు అవుతున్నారు. కాయ కష్టం చేసే కష్టజీవులైన గ్రామపంచాయతీ వర్కర్లకు పూట గడవని పరిస్థితిలో ఉన్నారు. ప్రభుత్వం డిసెంబర్ నుంచి నేరుగా వర్కర్స్ అకౌంట్లో జమ చేస్తామని చెప్పినా, మూడు నెలలు గడచిన రాష్ట్రవ్యాప్తంగా ఏ ఒక్కరికీ అకౌంట్లో కూడా నెల జీతాలు పడలేదు రోజు పనిచేసే శ్రవజీవులకు కడుపునిండా తిండి ఉండాలి కనీస అవసరాలు తీరాలంటే పైసలు అవసరం. పని చేస్తూ చేయించుకున్న ప్రభుత్వాం జీతాలు ఇవ్వకపోతే శ్రామిక వర్గం కష్టాలను తీర్చే వారే లేరని అర్థమవుతుంది ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న చెవిటి వాని ముందు శంఖం వుదిన చందంగా ఉందన్నారు కొన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు చెక్కులు రాసిచ్చిన నెలలో తరబడి ఎస్ టి ఓ ఆఫీసులో రాకపోవడం ఈ కుబేర్ అకౌంట్లో వేసిన అది ఇప్పటికి ఓపెన్ కాదు.ఈ కుబేరుడు అకౌంట్లో ఉన్న చెక్కుల్ని వెంటనే ఓకే చేసి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం నెలల తరబడి జీతాలు లేని కార్మికుల బతుకులు ఎలా ఉంటాయో ఉన్నంత అధికారులకు రాష్ట్రాన్ని పాలిస్తున్న ప్రభుత్వాది నేతలకు అర్థం కాకపోవడం శోచనీయం ఒకపక్క కోట్లాది రూపాయలు అభివృద్ధి పనుల కోసం, పెట్టుబడిదారుల కోసం ఖర్చు చేస్తున్న ప్రభుత్వం కాయకష్టం చేసే చిన్న ఉద్యోగులపై కనికరం లేకపోవడం సిగ్గుచేటు అన్నారు జీతాలు ఇవ్వకపోతే జిల్లా వ్యాప్తంగా కార్మికుల కూడగట్టుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు, వెంకటయ్య, కృష్ణయ్య, రామ్ చందర్, కోడెప్ప, రాజు, భీశప్ప ఆశప్ప సాయిబాబా, వెంకటప్ప, మొన్నే నాయక్, మనమ్మ, లక్ష్మి, సిద్ధిరాం, హనుమంతు,తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల అకస్మిక తనిఖీ

- కన్మనూర్ హై స్కూల్ ఆకస్మికతానికి
- మరికల్ మండల తాసిల్దార్ అనిల్ కుమార్



నారాయణపేట,మార్చి 15, ( నగర నిజం): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను మరికల్ మండల తాసిల్దార్ అనిల్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని తాసిల్దార్ అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ కన్మనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తాసిల్దార్ అనిల్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం బియ్యాన్ని పరిశీలించారు. తాసిల్దారు వెంట మరికల్ మండల ఆర్ఐ సుధాకర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్-స్వచ్ఛ గోపన్ పల్లి

- కోట్ల భగవంత్ రెడ్డి సేవ సమితి ఆధ్వర్యంలో స్వచ్ఛ గోపన్ పల్లి కార్యక్రమం



మార్చి, 15,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం గోపన్ పల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడవ శనివారం స్వచ్ఛ భారత్-స్వచ్ఛ అభియాన్ అనే కార్యక్రమం ద్వారా గ్రామంలో ఉన్న అపరిశుభ్రతను పరిశుభ్రతగా చేయడమే లక్ష్యంగా స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమంను కోట్ల భగవంత్ రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో గోపన్ పల్లి గ్రామ విద్యార్థులతో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో కోట్ల రాందేవ్ రెడ్డి,స్కూల్ హెడ్ మాస్టర్ అబ్దుల్ హక్,స్కూల్ కమిటి ఛైర్మెన్,గ్రామ సఫాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఘంగా కాన్షీరాం 91వ జయంతి వేడుకలు



ఇబ్రహీంపట్నం, మార్చి 15 ( నగరనిజం ) : భారతదేశ రాజకీయ చాణక్యుడు మాన్యవార్ కాన్షీరాం అని బీఎస్పీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యవార్ కాన్షీరాం 91వ జయంతిని పురస్కరించుకుని శనివారం బీఎస్పీ తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమిటీ జనరల్ సెక్రటరీ మల్లెల రఘు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కాన్షీరాం జయంతి కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ, ఉపాధ్యక్షులు లపంగి రాజులు ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడుతూ... భారతదేశ రాజకీయ చాణక్యుడు, ఎస్సీ, ఎస్టి బీసీ మైనారిటీ వర్గాల రాజకీయ చైతన్య దీపిక ఓటు మాది రాజ్యం మీదా అని ప్రశ్నించి, ఏ వర్గాలైతే అధికారానికి దూరంగా ఉన్నాయో ఆ వర్గాలకు అధికారం రుచి చూపించిన గొప్ప రాజకీయ శాస్త్రజ్ఞుడు మాన్యావార్ కాన్షీరాం అని కొనియాడారు. అదే విధంగా భారతదేశాన్ని పాలించడమే తమ అంతిమ లక్ష్యమని ప్రారంభించిన యజ్ఞమే బీఎస్పీ అన్నారు. ఆయన మన మధ్యన లేకపోయినా ఆయన ఇచ్చిన స్ఫూర్తికి, చైతన్యానికి నిలువెత్తు రూపమే ఉక్కు మహిళ బెహన్జి కుమారి మాయావతి అని అన్నారు. మాయావతి నాయకత్వంలో భారతదేశాన్ని పాలించే పాలకులుగా మనం అందరం సిద్ధం కావాలని, కంకణ బద్దులమై పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు డా.యడవల్లి శ్యామ్, రమణ, జంతుక సైదులు, మల్లెల బాలకృష్ణ, మల్లెల సుదర్శన్, మల్లెల యాదయ్య, మల్లెల జంగయ్య, మీసాల రవికుమార్, బాబు రావు, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మకుమారిస్ ఇవాల్యుయేటింగ్ లీగల్‌కు హాజరైన త్రిపుర జస్టిస్ అమర్నాథ్ గౌడ్



హైదరాబాద్ మార్చి 15 (నగరనిజం న్యూస్ ): గచ్చిబౌలి బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ఇవాల్యుయేటింగ్ లీగల్ అండ్ పర్సనల్ సక్సెస్ కార్యక్రమానికి త్రిపుర జస్టిస్ అమర్నాథ్ గౌడ్ మరియు జస్టిస్ ఈశ్వరయ్య హాజరైనారు. ఈ సందర్భంగా జరిగిన సత్సంగంలో వారు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ ప్రజాస్వామ్యాన్ని దృష్టిలో ఉంచుకొని న్యాయవాద వ్యవస్థ గురించి, న్యాయవాదుల ప్రాముఖ్యత మరియు నేటి సమాజంలో న్యాయవాదుల పాత్ర గురించి ప్రజా సమస్యలను దృష్టిలో ఉంచుకొని విశ్లేషణాత్మకంగా తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ సంతోష్ కుమార్ గౌడ్, సంపత్ కుమార్ గౌడ్ అడ్వకేట్, జగదీశ్వర్ గౌడ్ అడ్వకేట్, కృష్ణ అడ్వకేట్, వై భగవంతరావు అడ్వకేట్ పాల్గొన్నారు.

# సోషల్ వర్క్ కోర్సును ఆర్ట్స్ కళాశాలకు తరలించాలి

- ఏ. బి. వి. పి ఆధ్వర్యంలో వి. సి మరియు రిజిస్ట్రార్ కు వినతి



హైదరాబాద్ మార్చి 15 (నగరనిజం న్యూస్ )యూనివర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ కళాశాల యందు 2004 నుంచి నడుపుతున్న మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ కోర్స్ ను యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల, మెయిన్ క్యాంపస్ తార్నాక కు మార్చాలని అఖిల భారతీయ విద్యార్థి సంఘం (ఏబీవీపీ) ఆధ్వర్యంలో వైస్ ఛాన్సెలర్ ప్రో. యం. కుమార్ గారికీ మరియు ప్రో. నరేష్ రెడ్డి రిజిస్ట్రార్ గారికీ వినతిపత్రం సమర్పించడం జరిగింది. సోషల్ కోర్స్ ప్రారంభం నుంచి పి. జి. కళాశాల లో ఉండటం నేటికీ దాదాపు ఇరవై ఏండ్లు గా సెల్ఫ్ ఫైనాన్స్ డిపార్ట్మెంట్ గా ఉండటం వలన తగిన గుర్తింపు, గౌరవం, అదునాతన లైబ్రరీ, అకాడమిక్స్లో సరైన మౌలిక వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు . కానుక తక్షణమే మాస్టర్ అఫ్ సోషల్ వర్క్ (సంఘ సంక్షేమ శాస్త్రం) కోర్సు బదిలీ చేస్తూ, బడ్జెట్ కోర్సు మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జి. జీవన్, అలివేలు రాజు, ధ్రువన్ పృథ్వి బాలకృష్ణ, కదం పాండు రంగా,తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ఈసారి బడ్జెట్ లో నైనా విద్యా వైద్యానికి 40% నిధులు కేటాయించాలి

## మేడ్చల్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధి గాలి సంపత్ యాదవ్



మేడ్చల్ మార్చి 15 (నగరనిజం న్యూ స్) అసెంబ్లీలో ఈసారి బడ్జెట్ లో నైనా విద్యా వైద్యానికి 40% నిధులు కేటాయించాలని మేడ్చల్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధి గాలి సంపత్ యాదవ్ డిమాండ్ చేసారు. శనివారం మీడియాతో ఎన్ని ఉచితాలు ఇచ్చినా బూడిదల పోసిన పన్నీరే"నాన్నారు. ప్రతి ఒక్కరికి విద్యా వైద్యం రూపాయి కూడా ఖర్చు కాకుండా అందించినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఉచిత పథకాలతో అభివృద్ధి జరుగుతది అంటే ఇప్పటికే రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నారు. తెలంగాణలో 93 లక్షల తెల్ల రేషన్ కార్డ్స్ ఉన్నాయి.. ఇంకా 20 లక్షల కుటుంబాలు తెల్ల రేషన్ కార్డ్స్ కోసం దరఖాస్తులు చేసుకున్నారని, డబల్ బెడ్రూంల కోసమో ఇందిరమ్మ ఇళ్ల కోసమో 20 లక్షల కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నారు అంటే" అభివృద్ధి జరగ లేదని ఈ గణాంకాలు రుజువు చేస్తున్నాయన్నారు.

# చాతిలో నొప్పితో 9 నెలల గర్భవతి మృతి

- శంషాబాద్ లోని జిమ్స్ ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యంతోనే ప్రమీల మృతి చెందిందని పోలీసులకు ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు
- మృతురాలు మహేశ్వరం మండలం లోని అమీర్పేట కు చెందిన ప్రమీల
- కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ పోలీసులు





రాజేంద్రనగర్, మార్చి 15(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ లో విషాదం చోటు చేసుకుంది. చాతిలో నొప్పి రావడంతో 9 నెలల గర్భవతి మృతి చెందింది. అయితే శంషాబాద్ మండలంలోని ముచ్చింతల్ జీమ్స్ ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే ప్రమీల మృతి చెందిందంటూ మృతురాలి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.మృతురాలు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం లోని అమీర్ పేట గ్రామానికి చెందిన బుషమూలి ప్రమీల (33) గా పోలీసులు గుర్తించారు. శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం ఈ ఘటనకు



సంబంధించిన వివరాలు... పూర్వాపరాలు ఇలా ఉన్నాయి. మహేశ్వరం మండలంలోని అమీర్పేట ప్రాంతానికి చెందిన ప్రమీల (33) ప్రస్తుతం 9 నెలల గర్భవతి. ఈ నేపథ్యంలో గత కొన్ని రోజులుగా ఆమె శంషాబాద్ మండలంలోని ముచ్చింతల్ జీమ్స్ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతోంది. ఈ క్రమంలో ట్రీట్మెంట్ లో భాగంగా మార్చి 11వ తేదీన కుటుంబ సభ్యులు ప్రమీలను జీమ్స్ ఆస్పత్రికి తీసుకువచ్చే వైద్య పరీక్షలు చేయించారు. అయితే ప్రమీల ప్రస్తుతం 9 నెలల గర్భవతి కావడంతో ఆసుపత్రి వైద్యులు మూడు రోజులు అబ్జర్వేషన్ లో ఉంచుకొని వైద్య సేవలు అందించారు. మూడు రోజుల అనంతరం మార్చి 13వ తేదీన మందులు రాసిచ్చి ప్రమీలను ఇంటికి పంపించారు వైద్యులు. ఈ మేరకు మార్చి 18 వ తేదీన తిరిగి ఆసుపత్రికి రావాలని సూచించారు. ఇదిలా ఉండగా మార్చి 14వ తేదీ శుక్రవారం నాడు భోజనం అనంతరం ప్రమీల డాక్టర్స్ రాసిచ్చిన మందులు వేసుకొని పడుకున్నట్లు ఆమె భర్త బూషముని సాయిబాబు చెబుతున్నారు. అయితే ఆ తర్వాత కొద్దిసేపటికి చాతిలో నొప్పి రావడంతో తాము వెంటనే జీమ్స్ ఆసుపత్రికి తరలించినట్లు సాయిబాబు వెల్లడించారు. అయితే ఆ సమయంలో ఆస్పత్రిలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో అందుబాటులో ఉన్న నర్సులు వైద్య పరీక్షలు నిర్వహించి అప్పటికే ప్రమీల మృతి చెందినట్లు ప్రకటించారని మృతురాలి భర్త సాయిబాబు శంషాబాద్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వైద్యుల నిర్లక్ష్యంతోనే తన భార్య మృతి చెందిందని, ఇందుకు కారకులైన వైద్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. మృతురాలి భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి తెలిపారు. 9 నెలల గర్భవతి హఠాత్తుగా మృతి చెందడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు నెలకొన్నాయి.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.



ఖమ్మం : మార్చి 15, ( నగర నిజం బ్యూరో) :ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రంలోని శ్రీ వాసవి భవన్ ఫంక్షన్ హాల్ నందు రాయపూడి వెంకట శ్రీనివాస్-విద్యారాణి కుమారుని వివాహ వేడుకలలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొని నూతన వధూవరులు రోహినాధ్-భవాని లను ఆశీర్వదించారు..ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్,రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ,సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు,ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బోయిన వేణు,దోసపాటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు..

# ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ప్రతి ఇంట్లో పుస్తకాల గది ఉంచుకోండి

- గురుత్వాకర్షణను ధిక్కరించి కాంతివేగంతో సాగేదే స్వేరోయిజంస్వేరోలంతా భయాన్ని నిర్మూలించాలి
- డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వేరోస్ ఫౌండర్ ప్రెసిడెంట్.







ఖమ్మం : మార్చి 15, ( నగర నిజం ప్రతినిధి ):మాన్యశ్రీ కాన్షీరాం జయంతి నుండి అంబేడ్కర్ జయంతి వరకు జరిగే స్వేరోల పవిత్ర మాసంలో స్వేరోలు పాటించే భీమ్ దీక్షలో భాగంగా,అందరి ఇంట్లో పుస్తకాల గదితో పాటు పుస్తకాల గది ఏర్పాటుచేసుకోవాలన్నినం సాయంతో గురుత్వాకర్షణకు వ్యతిరేకంగా కాంతి వేగంతో ముందుకు సాగాలని స్వేరోస్ ఫౌండర్ చౌర్మెన్ డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ ఫీజు నేలకొండపల్లి బౌద్ధ క్షేత్రం వద్ద ఏర్పాటు చేసిన భీమ్ దీక్ష ప్రారంభించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.భూమ్ దీక్ష కేవలం నెల రోజులు మాత్రమే కాకుండా జీవితాంతం కొనసాగించాలని పిలుపునిచ్చారు.సమాజంలో పేద వర్గాలపై ఉన్న అణిచివేతన్నునంతోనే కాంతివేగంతో గాలివేగంతో పోటీ పడి ఎదురించాలన్నారు. స్వేరోలంతా ఏ పని చేసిన ఆ రంగంలో అందరికంటే గొప్పగా రాణించేలాకష్టపడి చేయాలని తెలిపారు.భీమ్ ధీక్షలో భాగంగా కుటుంబం అంతా కలిసి వారానికి కనీసం మూడు రోజులైన పుస్తకపఠనం చేయాలన్నారు. ఈ నెల రోజులు ఫోన్లకు దూరంగా ఉండి,పుస్తకాలకు దగ్గరగా ఉండాలన్నారు.ప్రపంచంలో గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు గెలీలియో, మేడం క్యూరీ,ఎలాన్ మస్క్,జుకర్ బర్గ్,స్టీవ్ జాబ్స్ వంటి విజేతల గురించి చదవి వారి గురించి పిల్లలకు బోధించాలని సూచించారు. గొప్పగొప్ప ప్రదేశాలను సందర్శించి,సంపద ఉన్నచోటికి మన పిల్లలను తీసుకెళ్లడం వల్ల పిల్లలు భవిష్యత్ లో ఉన్నతమైన వ్యక్తులుగా,బిజినెస్ మెన్ గా తయారయ్యే అవకాశం ఉందన్నారు.భీమ్ దీక్షలో భాగంగా అప్పులు చేసి పెళ్లిళ్లు చేయడం కాకుండా,డౌరీ వాపస్ కార్యక్రమం చేపట్టాలన్నారు.మద్యపానం,ధూమపానం దగ్గరికీ రానివ్వకుండా,గంజాయి వంటి డ్రగ్స్ కి దూరంగా ఉండాలన్నారు.పిల్లలను క్రీడాకారులుగా తీర్చిదిద్దడం ద్వారా, విద్యార్థులు ఆత్మహత్యలకు దూరంగా ఉంటారన్నారు.మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని గొప్ప వ్యక్తులుగా ఎదగాలని,మహనీయులు చెప్పిన అధికారం, ఆత్మగౌరవంతో బతకాలంటే ఆర్థిక స్వాతంత్ర్యం ముఖ్యమన్నారు. భీమ్ దీక్ష లో భాగంగా పేద వ్యాపారస్తులను కలిసి సత్కరించి ప్రోత్సహించాలన్నారు.స్వేరోలు వ్యాపార రంగంలో రాణించాలన్నారు.ఇంగ్లీష్ భాష,కోడింగ్ భాషలు నేర్చుకోవాలని,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వచ్చిన తర్వాత ఉద్యోగాలు పొందే అవకాశం కూడా లేదన్నారు.ఇంట్లో అన్ని పనులను స్వయంగా చేయగలిగే ఆప్టిమస్ రోబోను ఎలాన్ మస్క్ తయారు చేస్తున్నాడని, డ్రైవర్ లేకుండానే కారు నడిపే టెక్నాలజీ వచ్చిందని,అందుకు అనుగుణంగానే మన జ్ఞానం పెంచుకోవాలన్నారు. అంతేకానీ ఇంకా మొబైల్ వద్దే ఆగిపోవద్దని స్పష్టం చేశారు. షేర్ మార్కెట్ క్రిప్టో కరెన్సీ గురించి కూడా తెలుసుకోవాలన్నారు. భీమ్ విద్యా నిధి కింద సంపాదించే సొమ్ములో కొంత భాగం పేదల కోసం పక్కకు పెట్టాలన్నారు.ముగింపు సభ రోజు ఆ సొమ్ము అందించాలని తెలిపారు.మనకు తెలియకుండానే మనలో ఉండే భయాన్ని ఏప్రిల్ 13న భీమ్ దీక్ష ముగింపు రోజు తతతీసివేయాలన్నారు. వారంలో పదహారు గంటలు ఉపవాసం ఉంటే ఆరోగ్యానికి మంచిదని భీమ్ దీక్షలో ఇది పాటించాలని సూచించారు. రాబోయే రోజుల్లో స్వేరోయిజాన్ని అన్ని ఖండాలకు విస్తరిస్తామన్నారు.కాల్యక్రమంలో భాగంగా పిల్లలకు అక్షరభ్యాసం,జ్ఞాన ఖడ్గధారణ,పిల్లల కాళ్లు కడగడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఒక గంట పాటు పుస్తకపఠనం చేశారు. వీరయ్య సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, స్వేరోస్ వైస్ చైర్మెన్ మామిడాల ప్రవీణ్,ఊషన్న,సీనియర్ స్వేరోలు బల్గూరి దుర్గయ్య, బాలప్రసాద్,రమేష్,సదానందం,పుల్లయ్య కిషన్,ప్రకాష్,లలిత,శోభ తదితరులు పాల్గొన్నారు .

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## బండి సంజయ్‌ని కలిసిన వెంకటనారాయణ యాదవ్



ఖమ్మం : మార్చి 15, ( నగర నిజం ప్రతినిధి):ఖమ్మం టౌన్ బిజెపి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని ఖమ్మం టూ టౌన్ బిజెపి అధ్యక్షులు ధనియాకుల వెంకటనారాయణ యాదవ్ శనివారం కరీంనగర్ లోని బండి నివాసంలో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు . టూ టౌన్ అధ్యక్షులుగా నియమితులైన తర్వాత మొదటిసారిగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కలవడం సంతోషంగా ఉందని వెంకటనారాయణ తెలిపారు . జిల్లాలోని పార్టీ , నగరంలోని పలు సమస్యలపై బండి సంజయ్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు పేర్కొన్నారు . ఎన్ని సమస్యలు ఎదురైనా రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలు అమలులో బిజెపి నిరంతరం పోరాడాటం లో ముందు వరుసలో నిలవాలని వెంకటనారాయణ యాదవ్ కు సూచించారు . బండి సంజయ్ ని కలిసిన వారిలో బానోతు రవి చందు , కుమ్మరి రమేష్ , చంద్రు నాయక్ రవీందర్ తదితరులు ఉన్నారు.

## పీకలదాకా మద్యం సేవించాడు... మంచినీళ్లు అనుకొని యాసిడ్ తాగాడు

- యాసిడ్ తాగి వ్యక్తి మృతి
- శంషాబాద్ (మం) లోని నర్కూడలో ఘటన






రాజేంద్రనగర్, మార్చి 15(నగరనిజప్రతినిధి):హోలీ పర్వదినం కావడంతో రోజంతా ఉల్లాసంగా గడిపాడు... హోలీ రంగుల్లో మునిగితేని పీకలదాకా మద్యం సేవించి ఇంటికి వచ్చాడు....బాత్రూంలోకి వెళ్లి మంచినీళ్లు అనుకొని యాసిడ్ తాగి ఏకంగా ప్రాణాలే కోల్పోయాడు. తీవ్ర ఉషాదాన్ని నింపిన ఈ ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నర్కూడ గ్రామంలో చోటుచేసుకుంది. శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శంషాబాద్ మండలంలోని నర్కూడ గ్రామానికి చెందిన కమ్మరి ఆనంద్ చారి (62) శుక్రవారం నాడు హోలీ పర్వదినము కావడంతో రోజంతా రంగుల కేళీలో హుషారుగా గడిపాడు. ఈ మేరకు పీకలదాకా మద్యం సేవించి సాయంత్రం ఇంటికి చేరుకున్న ఆనంద్ చారి.... బాత్రూంలోకి వెళ్లాడు. అయితే ఏం జరిగిందో ఏమో తెలియదు గానీ మంచినీళ్లు అనుకొని బాత్రూంలో ఉన్న యాసిడ్ తాగాడు. బాత్రూం నుండి బయటకు వచ్చి కింద పడిపోవడంతో దుస్తులపై పడి ఉన్న పసుపు రంగు పదార్థాన్ని గుర్తించిన కుటుంబ సభ్యులు బాత్రూంలోకి వెళ్లి పరిశీలించారు. అయితే బాత్రూంలో ఉన్న యాసిడ్ బాటిల్ సగం ఖాళీ చేసి ఉండడంతో ఆనంద్ చారి యాసిడ్ తాగినట్లుగా గుర్తించారు. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటి అతన్ని శంషాబాద్ లోని ట్రైడెంట్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆనంద్ చారి పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో పుష్పానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం నాడు మృతి చెందినట్లు సీఐ నరేందర్ రెడ్డి వెల్లడించారు. మద్యం మత్తులో యాసిడ్ తాగడం వల్లనే ఆనంద్ చారి మృతి చెందినట్లు భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి తెలిపారు.

## ఏకపక్ష నిర్ణయాలతో దళితటీచర్లపై పెట్టిన సస్పెన్స్ ఎత్తివేయాలి

## ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తిక్

- ఏకపక్ష విచారణతో సస్పెన్షన్ సరైంది కాదు




నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గ పరిధి మార్చి 15 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం): పాన్ గల్ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈనెల 5వ తారీఖున పానగల్ బాలుర ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ సంబరాల్లో కొంతమంది విద్యార్థులు తప్పుదోవ పడుతుంటే ఒకే గదిలో అబ్బాయిలు అమ్మాయిలు కలిసి లోపల లాక్ వేసుకోని ఉండటం గమనించినటువంటి ఉపాధ్యాయులు వారిని మందలిస్తుంటే అవి చూసి కొంతమంది అదే స్కూల్లో పని చేస్తున్నటువంటి ఉపాధ్యాయులు విద్యార్థులతో మొబైల్ ఫోన్లు లేనప్పటికీ హుటాహుటిన వాళ్ళ ఐడియాలజీకి అనుబంధంగా పనిచేస్తున్నటువంటి ఒక విద్యార్థి సంఘాన్ని పిలిపించి న్యూసెన్స్ క్రియేట్ చేసి అదే రోజు ఎంఈఓని పిలిపించి విలేకరులను పిలిపించి ఏకధాటిగా టీచర్లకు వ్యతిరేకంగా రిపోర్ట్ రాసి కనీసం ఏం జరిగిందని అని కూడా ఉపాధ్యాయుల వైపు నుండి వాళ్ళ వాదనలు వినకుండా ఏకపక్షంగా నివేదిక రాసినటువంటి తీరును ఖండిస్తూ శనివారం పానగల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో నిజనిర్ధారణ కమిటీ వేయాలని పి డి ఎస్ యూ బి ఎస్ ఎఫ్ ఐ, ధర్మసమాజ్ పార్టీ ఎం ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థి సంఘాల బృందం స్కూలుకు రావడం జరిగింది. ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయుల మీద ఎలాంటి మరకలేదు. ఎలాంటి ఫిర్యాదులు లేవు పాఠశాలలో అమ్మాయిలకు ఏదైనా ఇబ్బంది కలిగితే కంప్లైంట్ బాక్స్ ఉంది దాంట్లో ఎలాంటి ఫిర్యాదులు లేవు. మహిళా ఉపాధ్యాయులకు కూడా ఎలాంటి ఫిర్యాదులు లేవు కానీ కొంతమంది పడని ఉపాధ్యాయులు ఫోన్ల ద్వారా ఆయా విద్యార్థి సంఘాన్ని పిలిపించి లేనిపోని అబండాలు వేసి అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని వాళ్ళ వ్యక్తిగతమైనటువంటి పరువును దెబ్బతీయటమే లక్ష్యంగా వారి ఉద్యోగాలు తొలగించడం లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి ఒక విద్యార్థి సంఘం ఈ పనిని చేయడం చాలా దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. రాష్ట్రంలో మరియు జిల్లాలో ఈ విధంగా దళిత టీచర్లను టార్గెట్ గా చేసి పనిచేయడం వారి ఉద్యోగం నుంచి తొలగించడం లక్ష్యంగా పనిచేయడం సరికాదని కార్తీక్ మాదిగ హెచ్చరించారు. తక్షణమే దీనిమీద నిజనిర్ధారణ కమిటీ వేసి వాస్తవాలను గ్రహించి వెంటనే అక్రమ సస్పెన్షన్ ఎత్తివేయాలని డి ఆర్ డి ఓ రాసినటువంటి విచారణ రిపోర్టు కూడా ఏకపక్షంగానే ఉన్నదని దీని వెనకాల రాజకీయ కుట్ర కోణాలు కూడా ఉన్నట్లుగా మేము ఆరోపిస్తున్నామన్నారు.స్కూల్లో ఏదైనా సంఘటన జరిగితే ప్రధాన ఉపాధ్యాయుని దృష్టికి తీసుకువెళ్లాలి. కానీ ఒకేరోజు విద్యార్థి సంఘాలు ఆ సంఘటన జరిగిన పది నిమిషాలోనే విద్యార్థి సంఘాలు రావడం ఎంఈఓ రావడం ఎవరి ఫోన్లు చేసి రప్పించారనేది విచారణ చేసి దీని వెనకాల ముమ్మాటికి కొంతమంది అదే స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల ప్రోత్బలం కారణంగానే వారి మొబైల్ నుండి ఫోన్లు వెళ్లినాయి అని మేము ఆరోపిస్తున్నాం దయచేసి వాళ్ళ కాల్ డాటాను కూడా పరిశీలిస్తే నిజనిర్ధాన నిర్ధారణ ఏమిటి అనేది తెలుస్తుందన్నారు. చాలా సున్నితమైనటువంటి స్కూల్ పంక్షన్ లో ఆడపిల్లలు డ్రెస్ లు మార్చుకోవడం కోసం ప్రత్యేకమైన రూమ్ కేటాయించినప్పటికీ కొంతమంది అమ్మాయిలు పైకి వెళ్లడం చూసి అదే పనిగా వారి వెనకాల అబ్బాయిలు వెళితే అది చూసినటువంటి ఉపాధ్యాయుడు వారిని మందలించి మంచి మాటలు చెప్పి క్రమశిక్షణ చర్యలు తీసుకోవడంలో భాగంగావారిని గట్టిగా హెచ్చరిస్తుంటే ఇదే అదునుగా భావించినటువంటి ఉపాధ్యాయులు ఈ అంశాన్ని ఎలాగైనా రచ్చ చేయాలని వారికి అనుకూలంగా ఉండే విద్యార్థి సంఘాన్ని రప్పించి ప్రతిష్ట దెబ్బతీయడానికి కారణమయ్యారు. బుద్ధి మాటలు చెప్పి క్రమశిక్షణ గాడిలో పెట్టాలని చూసిన ఉపాధ్యాయుల మీద కూడా వేటువేయడం అనేది సమాజానికి ఉపాధ్యాయ లోకానికి విద్యార్థి లోకానికి మంచి సందేశం కాదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పవన్ కుమార్, బి ఎస్ ఎఫ్ ఐ బిరాష్ట్ర కార్యదర్శి దాస్, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గంధం లక్ష్మయ్య మాదిగ, మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పెరుమాండ్ల రామకృష్ణ, ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్రీను ఎంఎస్ఎఫ్ స్వామి మాదిగ ఆది ప్రభాస్ మాదిగ, తరుణ్ మాదిగ వినోద్ మాదిగ, శ్రీను మాదిగ ధర్మ సమాజ పార్టీ నాయకులు అశోక్, బత్తిని రామకృష్ణ ప్యాట లక్ష్మణ్,ప్యాట జానీ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ జిల్లా నేత మంచర్ల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

- శ్రీనివాస్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి కేటీఆర్, పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, గులాబీ పార్టీ శంషాబాద్ (మం) అధ్యక్షుడు మోహన్ రావు
- శ్రీనివాస్ కు అభినందనలు తెలిపిన టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు





రాజేంద్రనగర్, మార్చి 15(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మంచర్ల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు శనివారం నాడు ఘనంగా జరిగాయి. మాజీ మంత్రి,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తోపాటు ఆ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సహా వివిధ పార్టీలకు చెందిన నేతలు మంచర్ల శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, గులాబీ పార్టీ రంగారెడ్డి జిల్లా సీనియర్ నేత ఆయన మంచర్ల శ్రీనివాస్ తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వ అధికారంలోకి రాగానే మంచర్ల శ్రీనివాస్ మలిదశ ఉద్యమంలో పోషించిన క్రియాశీలక పాత్రను దృష్టిలో పెట్టుకొని ఆయన సతీమణికి నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని కట్టబెట్టారు. అయితే శనివారం నాడు శ్రీనివాస్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేటీఆర్ తో పాటు, కార్తీక్ రెడ్డి, శంషాబాద్ మండల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు, జీ.వై. ప్రభాకర్ (శంషాబాద్ మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు), గులాబీ పార్టీ జిల్లా సీనియర్ నేతలు రాచమల్ల సురేష్ (బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు),చిన్నగండు రాజేందర్, మంచర్ల హరికృష్ణ, ఆర్కే రమేష్, వెంకట్ రెడ్డి, పాల్మాకుల్ అశోక్, వీరమల్లు హనుమంతు ముదిరాజ్, ఆర్.ఎస్ రమేష్, గుంటి చరణ్, రాచమల్ల దయానంద్ తదితర నేతలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు కేక్ కట్ చేయించి, ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

### శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీఎస్ఎస్ఓ అధ్యక్షుడు లక్ష్మీ నివాస్

మరోవైపు గులాబీ సీనియర్ నేత మాచర్ల శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీప్రసాద్. శనివారం నాడు శ్రీనివాస్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని స్వయంగా ఆయనను కలుసుకుని అభినందనలు తెలియజేశారు. దేవుడి ఆశీస్సులతో శ్రీనివాస్ మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని లక్ష్మీ నివాస్ ఆకాంక్షించారు.




## పేకాట స్థావరం పై నారాయణపేట పోలీసుల దాడులు






నారాయణ పేట మార్చి 15, (నగర నిజం,): నారాయణపేట జిల్లాలోని శనివారం సాయంత్రం శాసన్ పల్లి గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు డబ్బులు పందెం పెట్టుకొని పేకాట ఆడుతుండగా, పేకాట స్థావరం పై నారాయణపేట పోలీసులు దాడులు నిర్వహించి 05గురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుంచి మూడు ద్విచక్ర వాహనాలు, ఐదు సెల్ ఫోన్లు 2400/- రూపాయల డబ్బులు మరియు 52 పేకా ముక్కలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. వీరంతా నారాయణపేట మరియు శాసన్ పల్లి గ్రామాలకు చెందిన వ్యక్తులు, ఇట్టి వ్యక్తులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి గేమింగ్ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగింది అని నారాయణపేట ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. ఇట్టి దాడిలో హెడ్ కానిస్టేబుల్ నారాయణ కానిస్టేబుల్ లింగమూర్తి, అశోక్, సుధాకర్ మరియు హోంగార్డ్ శ్రీను లు పాల్గొనడం జరిగింది.


## గంజాయి రవాణా చేస్తున్న ముఠాను అరెస్ట్ చేసిన పోలీస్‌లు




చౌటుప్పల్ మార్చ్ 15 (నగర నిజం) : చౌటుప్పల్ పోలీసులు, ఎస్ ఓ టి బృందం చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీలు నిర్వహించి అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న అయిదుగురు నిందితులు మొహమ్మద్ ఇమ్రానుద్దీన్ వయస్సు 32 సంవత్సరాలు ఎర్రకుంట, బాలాపూర్ మండలం,అబ్దుల్ ఆసిఫ్ వయస్సు 26 సంవత్సరాలు,సంతోష్‌నగర్ హైదరాబాద్.మోసిన్ ఖాన్ వయస్సు 26 సంవత్సరాలు సంతోష్ నగర్, హైదరాబాద్, మొహమ్మద్ అమీర్ వయసు 26 సంవత్సరాలు, చంద్రయాన్ గుట్ట, హైదరాబాద్, సయ్యద్ ఇస్మాయిల్, వయస్సు 24 సంవత్సరాలు, హబీబ్‌నగర్, సంతోష్ నగర్ లను అరెస్టు చేసి వారి నుండి 22 కిలోల గంజాయి 5 మొబైల్ ఫోన్లు, రెండు కార్లు టి ఎస్ 11 ఇ డబ్ల్యూ 4138 నంబర్ కలిగిన స్విఫ్ట్,మహేంద్ర థార్ నంబర్ టి ఎస్ 11 ఇ వై 0972 కార్లు స్వాధీనం చేసుకున్నారు. ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వ

## ఘనంగా జేబీ గ్రూప్ కళాశాలల వార్షికోత్సవం సంబరాలు



మొయినాబాద్, 15(నగర నిజం ):జేబీ గ్రూప్ కళాశాలల వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ నరేంద్ర కుమార్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ హైదరాబాద్ మరియు అతిథులుగా మేజర్ కొనాల్ సింగ్ ఆఫీసర్ కమాండింగ్ ఆఫ్ ఇంటలిజెంట్ ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ మరియు కర్ణాటక మరియు శ్రీ సిహెచ్ రూపేష్ ఐపీఎస్ ఎస్పీ ఆఫ్ పోలీస్ తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో హైదరాబాద్ వారు పాల్గొన్నారు జేబీ కళాశాలల కార్యదర్శి శ్రీ జెవి కృష్ణారావు ఆధ్వర్యంలో ఈ వార్షికోత్సవం నిర్వహించబడినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా కళాశాల లు అత్యున్నతమైన మరియు నాణ్యమైన విద్యను ఇంజనీరింగ్, మెడికల్, ఫార్మసీ, లా , డెంటలు మరియు ఆర్కిటెక్చర్ విభాగాలలో అందిస్తున్నాము.మా కళాశాల నందు విద్యనభ్యసించిన విద్యార్థులు దేశ విదేశాలలో అత్యున్నతమైన స్థానాలలో సేవలందిస్తున్నారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ ఏ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఈ వార్షికోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని మరియు మెడికల్ ఎడ్యుకేషన్ లో విద్యార్థులు అత్యున్నతమైన ప్రతి భ కనబరిచి దేశానికి సేవ చేయాలని విద్యార్థులకు సూచించారు.ఇంకా ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ బి దీపిక, జోగినపల్లి సొసైటీ కార్యదర్శి జె వంశీధర్ రావు, ట్రెజరర్ శ్రీమత జె గాయత్రి మరియు విద్యాసంస్థలోని అన్ని కళాశాలల ప్రిన్సిపాల్ హెచ్వోడీస్ మరియు అధ్యాపకులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

# దీర్ఘకాలిక రుణాలను సద్వినియోగం చేసుకోండి

## - మల్కారం పీఏసీఎస్ చైర్మన్ బూరుకుంట సతీష్ -

- మల్కారం సహకార సంఘం వద్ద రైతులకు దీర్ఘకాలిక రుణాలు పంపిణీ చేసిన చైర్మన్ సతీష్
- 9 మంది రైతులకు 37.26 లక్షల మేర రుణాలు పంపిణీ





రాజేంద్రనగర్, మార్చి 15(నగరనిజం ప్రతినిధి):దీర్ఘకాలిక రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని శంషాబాద్ మండల్ మల్కారం సహకార బ్యాంకు చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ బూరుకుంట సతీష్ పిలుపునిచ్చారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వారికి పంట రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని మల్కారం సహకార బ్యాంకు వద్ద శనివారం నాడు చైర్మన్ బూరుకుంట సతీష్ పలువురు రైతులకు దీర్ఘకాలిక రుణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 9 మంది రైతులకు చైర్మన్ సతీష్ చేతుల మీదుగా 36.26 లక్షల మేర దీర్ఘకాలిక రుణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన చైర్మన్ సతీష్..... రైతుల ప్రయోజనం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని దీర్ఘకాలిక, స్వల్పకాలిక పంట రుణాలను మంజూరు చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. అయితే రైతులు దీర్ఘకాలిక పంట రుణాలను సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా త్వరలోనే మరో 26 మంది రైతులకు 38.70 లక్షల పంట రుణాలను పంపిణీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇందుకోసం అర్హులైన సభ్యులు దరఖాస్తు చేసుకోవాలని చైర్మన్ సతీష్ సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు మహమ్మద్ వాజిద్ ఖాన్, తెలుగు శంకరయ్య, పిండి కృష్ణారెడ్డి, మూడావత్ రెడ్యా, సొసైటీ సెక్రటరీ పిజె సురేందర్, నీరటి విక్రం తదితర రైతులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన నందిగామ మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్






షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 15 నగర నిజం నందిగామ మాజీ ఎంపీపీ యం శివ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో షాద్నగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జనహృదయనేత పిలిస్తే పలికే ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ జన్మదిన సందర్భంగా భారీ గజమాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నందిగామ మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ తెలిపారు. మరియు ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ పుట్టినరోజు సందర్భంగా చేగూర్ మాజీ వార్డు సభ్యులు ఎం భాస్కర్ గౌడ్, ఎం యాదగిరి గౌడ్, పెబ్బే శ్రీశైలం, పెబ్బే రవితేజ, గుండాల వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు బు య్యని సతీష్ గౌడ్, అందరూ కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శాలువలతో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.





# నేడు వనపర్తి నియోజకవర్గ అన్ని మండలాల్లో నిరసన కార్యక్రమం జయప్రదం చేయాలి

- టి పి సి సి పిలుపుమేరకు- ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి ఆదేశం మేరకు

వనపర్తి జిల్లా : నగర నిజం మార్చి 15 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) శాసన మండలి సభలో నిండు శాసనసభ సాక్షి గా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై. శుక్రవారం నాడు కె టీ ఆర్, బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా నేడు ఆదివారం రోజున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని టి పి సి సి ఇచ్చిన పిలుపుమేరకు వనపర్తి నియోజకవర్గం పరిధిలోని ప్రతి మండల కేంద్రాలలో కె టి ఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలను దహనం చేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఆదేశం మేరకు విజ్ఞప్తి కావున పార్టీ శ్రేణులు, మార్కెట్ కమిటీ చైర్మన్ వనపర్తి పట్టణ అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ మున్సిపల్ కౌన్సిలర్ ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ మహిళ సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ వికలాంగుల మత్స్యకార ఎన్ ఎస్ యు ఐ సేవాదళ్ ఐ ఎన్ టి యు సి వర్ఫ్ బోర్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు మాజీ కౌన్సిలర్ మాజీ కోఆప్షన్ నెంబర్స్ అన్ని వార్డుల అధ్యక్షులు మాజీ జెడ్పిటిసిలు ఎంపిటిసిలు సర్పంచులు గ్రామ కమిటీ అధ్యక్షులు నాయకులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, సంఘాల నాయకులు, పార్టీ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరని ఎమ్మెల్యే కోరడం జరిగింది

# షాద్నగర్ ముద్దుబిడ్డ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్నకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

- ఎస్ బి పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు(న్యాయవాది) బొడుగు విజయ్ కుమార్,



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 15 నగర నిజం జనం మెచ్చిన నాయకుడు మా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్న అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు(న్యాయవాది) బుడుగు విజయ్ కుమార్, అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మా ఎమ్మెల్యే శంకర్ అన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్ బి పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు (న్యాయవాది) బుడుగు విజయ్ కుమార్ తెలిపారు.

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జన్మదిన సందర్భంగా ప్రాథమిక పాఠశాల, విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు బెడ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్





షాద్నగర్ ప్రతినిధి 15 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జే సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వీళ్ళ పల్లి శంకర్ పుట్టినరోజు సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు,రౌండ్ టేబుల్, కొత్తూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ జనిగే జగన్ , ఎమ్మె సత్తయ్య,ఎర్రోళ్ల జగన్,మహేష్ గౌడ్, పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, శ్రీను,జగన్,బబ్లు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం

- హక్కుల పై అవగాహన కలిగి ఉండాలని పౌరసరఫరాల అధికారులతో సమావేశం
- అదనపు కలెక్టర్ రెవెన్యూజీ, వెంకటేశ్వర్లు



వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 15 (ప్రతినిధి ఎర్రమను బాలరాజు)మార్చి 15, ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా శనివారం నాడు జిల్లా కలెక్టరేట్లోని పౌరసరఫరాల అధికారి కార్యాలయంలో వినియోగదారులకు హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వినియోగదారులు ఎక్కడైనా ఏవైనా వస్తువులు కొనేటప్పుడు వాటి నాణ్యత ప్రమాణాలు, ఎక్స్పైరీ డేట్ వంటివి జాగ్రత్తగా చెక్ చేసుకోవాలన్నారు. ఇటీవల కాలంలో ఆన్లైన్ వేదికగా చాలా మోసాలు జరుగుతున్నాయని, ఒకవేళ వినియోగదారులు ఏదైనా కొనుగోలు చేసి మోసపోయినట్లయితే ఆన్లైన్ ద్వారానే వినియోగదారుల ఫోరంను సంప్రదించవచ్చు అని చెప్పారు. డిజిటల్ విధానం ద్వారా వినియోగదారులు ఫిర్యాదులు చేయవచ్చని, అదేవిధంగా వర్చువల్ హియరింగ్ ద్వారా సకాలంలో సత్వర న్యాయం పొందవచ్చు అని చెప్పారు. ఈ సేవల విషయంలో అందరూ అవగాహన కలిగి వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, డీటీ లు, ఇతర అధికారులు, వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.



**రంగారెడ్డి/ నగరనిజం : షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కేశంపేట్ మాజీ జడ్పీటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**

## ఎమ్మెల్యే శంకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన షాద్ నగర్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మామిడి ప్రవీణ్ రెడ్డి



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 15 నగర నిజం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పాలిటి పెన్నిధి, నియోజకవర్గానికి విద్యాప్రదాత, నిరంతరం నియోజకవర్గం అభివృద్ధిని కాంక్షించే షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు షాద్ నగర్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మామిడి ప్రవీణ్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువా పూలమాలతో సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో షాద్ నగర్ సోషల్ మీడియా కో కోకన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, మెకం కృష్ణ ముదిరాజ్ పెంజర్ల గ్రామం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

16 ఆదివారం,మార్చి,2025

# "ఘనంగా చెనమోని రమేష్"
# "జన్మదిన వేడుకలు"





- మానవత్వం చాటుకున్న చెనమోని రమేష్ అభిమానులు
- స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ అంధ విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం

ఇబ్రహీంపట్నం, మార్చి 15 ( నగరనిజం ) : ఆదిభట్ల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెనమోని రమేష్ కు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఆయన జన్మదిన వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పలువురు నేతలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శనివారం చెనమోని రమేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం సమీపంలోని వినోబానగర్ స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ అంధ విద్యార్థుల ఉచిత వసతి గృహంలో ఆయన అభిమానులు మహేష్, వంగూరి లింగం యాదవ్, పంది శ్రీనివాస్, సాయి, తదితరులు ఆయన యొక్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంధ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ... ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ నిరంతరం ప్రజా సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న చెనమోని రమేష్ ఆయుష్,ఆరోగ్యాలతో కలకాలం జీవించాలని ఆకాంక్షించారు. జననేతగా, జనం మెచ్చిన నేతగా కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కుగా ఉంటూ, కాంగ్రెస్ పార్టీకి ప్రజా సంక్షేమానికి ఆయన చూపుతున్న కార్యదక్షిత ఆదర్శనీయమని ప్రశంసించారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని, ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుండాలని ఆకాంక్షించారు. ఎలాంటి ఆపద వచ్చినా క్షణాల్లో వారికి అండగా నిలబడే గొప్ప నాయకులు చెనమోని రమేష్ అని కొనియాడారు. నీతి, నిజాయితీగా, నిబద్ధతతో పనిచేసే నాయకులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారన్నారు. చెనమోని రమేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని తన అభిమానులు అంధ విద్యార్థులకు అన్నదానం చేసి సేవా భావాన్ని చాటుకోవడం అభినందనీయమని స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ చైర్మన్ రాజు పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని కోరారు. భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ చెనమోని రమేష్ ను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ అంధ విద్యార్థుల వసతి గృహానికి చేయూతనివ్వాలని ఆయన కోరారు. అంధ విద్యార్థులకు చేయూత నివ్వడంలో ఉన్న సంతృప్తి మరెందులో లేదన్నారు. చెనమోని రమేష్ నిండూ, నూరేళ్ళు వర్థిల్లాలని ఆ భగవంతున్ని ఆయన వేడుకున్నారు. ప్రతి ఒక్కరూ అంధ విద్యార్థుల ఆశ్రమానికి సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ ఇంఛార్జి ధనరాజ్, శ్రావణ్, అభిమానులు మహేష్, లింగం యాదవ్, శ్రీను, సాయి, అంధ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన షాద్నగర్ మీడియా మిత్రులు



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 15 నగర నిజం ఎమ్మెల్యే శంకర్ కు పూల బొకే అందజేస్తున్న ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్ట్ ఎల్ మోహన్ రెడ్డి, జర్నలిస్ట్ కేపీ, రిపోర్టర్ రాకేష్ తదితరులు.

## చికిత్స పొందుతున్న పెద్దపల్లి వేణుగోపాల్ రెడ్డిని పరామర్శించిన

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తిరుపతయ్య



గద్వాల జిల్లా: నగర నిజం మార్చి 16(ప్రతినిధి ఎర్రమను బాలరాజు)గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి తండ్రి వేణుగోపాల్ రెడ్డి కి కర్నూలు లోని శనివారం నాడు ఒ ప్రవేట్ ఆసుపత్రి నందు స్వల్ప శాస్త్ర చికిత్స పొందుతూ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ భర్త రాష్ట్ర నాయకులు తిరుపతయ్య వేణుగోపాల్ రెడ్డి ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకి మనోధైర్యం ఇచ్చి ,ఆరోగ్య విషయంపై ఆడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకి సూచించారు వారితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెదొడ్డి రామకృష్ణ, పాతపాలెం ఆనంద్ గౌడ్, పటేల్ శ్రీనివాసులు, సద్దనోముపల్లి గోపాల్, క్రాంతి తదితరులు ఉన్నారు..

## నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన పార్లమెంటు సభ్యులు మల్లు రవి

- ముఖ్య అతిదిగా హాజరైన రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు
- ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ విందులో పాల్గొన్న పార్లమెంటు సభ్యులు డా: మల్లు రవి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు
- నాగర్ కర్నూల్ నియోజకవర్గం శాసనసభ్యులు రాజేష్ రెడ్డి







నాగర్ కర్నూల్ జిల్లా: నగర నిజం (మార్చి 16 ప్రతినిధి ఎర్రమను బాలరాజు ) : నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలోని రూబీ గార్డెన్ లో శనివారం రోజున నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో గల ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ పండుగ సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు , నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి , కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి , రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఉబెదుల్లా కొత్వాల్ , గద్వాల జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ సరిత తిరుపతయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల నుంచి విచ్చేసిన ముస్లిం సోదర సోదరీమణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అదేవిధంగా ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి సంక్షేమం కొరకు ప్రభుత్వం తోడ్పడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాగర్కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని ముస్లిం సోదర సోదరీమణులు ఏడు నియోజకవర్గాల్లో సీనియర్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

## రేషన్ డీలర్ల కమిషన్ల నిధులను విడుదల చేయండి శాసనమండలిలో మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 15 నగర నిజం గత మూడు నెలలుగా కమిషన్ల నిధులు రాక రాష్ట్రవ్యాప్తంగా రేషన్ డీలర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి శనివారం శాసనమండలిలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. రూ. 70 కోట్లకు పైగా నిధులు బకాయిలు ఉన్నాయని, ఇటీవలనే చేగుంటలో రేషన్ డీలర్ ప్రభాకర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని, నిధులను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.కాంగ్రెస్ రేషన్ డీలర్లకు 5000 వేతనం, 300 కమిషన్ ఇస్తామని ఎన్నికల సమయం చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. గురుకుల పాఠశాలలో విద్యార్థుల అవస్థలు కొనసాగుతూనే ఉన్నాయని, విద్యార్థులు అనారోగ్యాల బారినపడి చెందుతున్నారని, ఫుడ్ పాయిజన్ అయ్యి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సభ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం గురుకుల పాఠశాలల పురోగతిపై దృష్టి సారించాలని సూచించారు. గురుకుల పాఠశాలలో ముఖ్యంగా పేద విద్యార్థులు చదువుతారనే విషయాన్ని గ్రహించి, వాళ్లకు పౌష్టికాహారాన్ని ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## గద్వాల జిల్లాలోని కాన్సిరాం 91 వ ఘనంగా జయంతి వేడుకలు

- యువజన కాంగ్రెస్ గద్వాల నియోజకవర్గ జనరల్ సెక్రటరీ ధరూర్ రవి ఆధ్వర్యంలో



గద్వాల జిల్లా: నగర నిజం మార్చి 16 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు)దేశ రాజకీయాల్లో కాన్షీరామ్ ప్రవేశం గొప్ప సంచలనమని,అంబేద్కర్ కలలు నిజం చేయడానికి ముందుకురికిన రాజనీతిజ్ఞుడు కన్షీరామ్ అని యువజన కాంగ్రెస్ నాయకుడు ధరూర్ రవి అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని శనివారం నాడు అంబేద్కర్ చౌరస్తాలో బహుజన రాజ్య సమితి,ప్రజా సంఘాల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కన్షీరామ్ జయంతి వేడుకలలో యువజన కాంగ్రెస్ గద్వాల నియోజకవర్గ జనరల్ సెక్రటరీ ధరూర్ రవి సీనియర్ బహుజన ఉద్యమకారులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగర్ దొడ్డి వెంకట్రాములు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,ప్రజాఫ్రంట్ నాయకులు ప్రభాకర్,అతికూర్ రహిమాన్ లతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..అనంతరం వారు మాట్లాడుతూ ఈ దేశాన్ని పాలించడమే లక్ష్యంగా రాజ్యాధికారం వైపు వెళ్తేనే బహుజనులకు భవిష్యత్ ఉంటుందని స్పష్టం చేసిన కాన్షీరామ్ ఆయన మరణించిన ఆయన ఆశయం మరణించలేదన్నారు.సమాజంలో 85 శాతంగా ఉన్న బిసి, ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ ప్రజలకు రాజ్యాధికారం దక్కాలనే సిద్ధాంత భూమికలో ఉత్తరప్రదేశ్లో రాజకీయ ప్రకంపనలు సృష్టించిన గొప్ప వ్యూహకర్త కాన్సీరామ్ అని కొనియాడారు...ఈ కార్యక్రమంలోబహుజన రాజ్యసమితి నాయకులు వాల్మీకి, వినోద్,కొళ్ల ఉస్సేన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగర్ దొడ్డి వెంకట్రాములు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,ప్రజాఫ్రంట్ నాయకులు ప్రభాకర్,అతికూర్ రహిమాన్, బహుజన రాజ్యసమితి నాయకులు వాల్మీకి, వినోద్,కొళ్ల ఉస్సేన్,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఉప్పేర్ సుభాన్,అంగడి బసవరాజు,టిఆర్ఎస్వీ జిల్లా నాయకులు కురువ పల్లయ్య,టవర్ మక్బూల్, కృష్ణ,నాగన్న,దామోదర్, రహిమతుల,దానయ్య,బహజన రాజ్య సమితి నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, అఖిలపక్ష నాయకులు తదితరులు ఉన్నారు..

## దేవరకద్ర నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన

- ప్రజా పరిపాలనలో అభివృద్ధి లక్ష్యంగా ప్రతి కుటుంబానికి పథకాలు
- ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి (జి ఎం ఆర్)







మహబూబ్నగర్ జిల్లా: నగర నిజం మార్చి 16(ప్రతినిధి ఎర్ర మన్ను బాలరాజు) దేవరకద్ర నియోజకవర్గం,భూత్పూర్ మండలం భట్టుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శనివారం నాడు శంకుస్థాపన చేసిన అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ..గత పదేండ్ల బి.ఆర్.ఎస్.పాలనలో భట్టుపల్లి గ్రామంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తిలు కట్టుకుంటూ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామన్నారు. పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే సహకారం అవుతుందన్నారు.ఇల్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.తదనంతరం గ్రామంలో సిసి రోడ్లు, తదితర అభివృద్ధి కార్యక్రమాలకు నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అనునిత్యం ప్రజల మధ్యలో ప్రజానాయకుడు మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి




కొల్లాపూర్ మార్చి 15 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) కోడేరు మండలం సింగాయిపల్లి గ్రామానికి చెందిన దామర్ల పట్టాబి రామ రావు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజాపూర్ గ్రామ బిఆర్ ఎస్ నాయకులు చిన్న బిచ్చన్న భార్య ఉషణమ్మ గుండె పోటుతో మృతి చెందారు. శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అదే గ్రామానికి చెందిన కుమ్మరి రాణి ఆటోలో వెళ్తున్న సమయంలో బస్ ఢీకొని కాలు పూర్తిగా విరిగింది వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. రాజాపూర్ మాజీ సర్పంచ్ పి హెసు హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.అదే గ్రామానికి చెందిన మన్నే హనుమంత్ రెడ్డి గత కొద్ది రోజుల క్రితం క్రింద పడి కాలుకి గాయం అయ్యి ఏంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారితో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# అఖిలపక్ష సమావేశాన్ని విజయవంతం చేయండి

## మహేశ్వరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బంగరిగళ్ల లాజరు

మహేశ్వరం మార్చి 15 (నగరనిజం). మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో విలీనం చేయాలా వద్దా అనే నిర్ణయాన్ని అఖిలపక్ష నాయకులందరూ ఐక్యమత్తంగా ఉండి సమావేశాన్ని విజయవంతం చేయాలని మహేశ్వరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బంగరిగళ్ల లాజర్ పేర్కొన్నారు. నేడు ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు బ్యాంక్ ఆఫ్ బరోడా భవనం (కర్నాటి మనోహర్ బిల్డింగ్ ) లో అఖిలపక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కల్పాల వద్దా అనే అంశంపై సమావేశం ఏర్పాటు చేసి సలహాలు సూచనలు తీసుకొని ముందుకెళ్దాం అని ఆయన తెలిపారు. మండలంలో ఉన్నటువంటి ప్రతి రాజకీయ పార్టీ నాయకుడు సమయాన్ని కేటాయించుకొని ఖచ్చితంగా అఖిలపక్ష సమావేశానికి హాజరుకావాలని ఆయన ఆహ్వానించారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ కోరుతూ వినతి



హైదరాబాద్ ,మార్చ్ 15 (నగరనిజం) : రాష్ట్రంలోని అన్ని కోర్టుల్లో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నియామకాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ టీపీసీసీ లీగల్ సెల్ నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఎల్బీనగర్ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎంపీ , టీపీసీసీ క్యాంపైన్ కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్‌ను కలిసి, టీపీసీసీ లీగల్ సెల్ సభ్యులు ఈ విజ్ఞప్తిని అందజేశారు. ఈ సందర్భంగా మధు యాష్కీ యాష్కీ మాట్లాడుతూ, ఇటీవల జరిగిన జీపీ , ఏజీపీ నియామకాల్లో రిజర్వేషన్ నిబంధనలను పాటించకుండా ఇతర పార్టీలకు చెందిన వారిని నియమించారని, ఈ విషయం సీఎం రేవంత్ రెడ్డికి తెలియకుండా కొంత మంది అధికారులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. త్వరలో సీఎం ను కలిసి ఈ విషయాన్ని వివరిస్తానని, లీగల్ సెల్ సభ్యులకు సీఎం తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ రంగారెడ్డి జిల్లా చైర్మన్, హయత్‌నగర్ కోర్టు అధ్యక్షుడు బొడ్డు బిక్షపతి గౌడ్, టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ దాసరి శ్రీనివాస్, చలిచిమల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పై స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ వార్షికోత్సవం

## ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి






హయత్ నగర్,మార్చ్ 15 (నగరనిజం) : హయత్ నగర్ డివిజన్ పరిధి సూర్య నగర్ కాలనీలోని పై స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ వార్షికోత్సవాన్ని యాజమాన్యం శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ.. యాన్యువల్ డే, సైన్స్ ఫేర్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో ఉన్నటువంటి కళా నైపుణ్యాన్ని, మరియు వారి ప్రతిభను గుర్తించవచ్చని, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని వారు అభినందించారు. ఈ సందర్భంగా పై స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ నిర్వాహకులు మాట్లాడుతూ..మా విద్యాసంస్థను ఇంతగా ఆదరిస్తున్నటువంటి ఈ ప్రాంత ప్రజలకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరచిన పలువురు విద్యార్థులకు మొమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి

## తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ ఎడ్యుకేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఏ. నరేంద్రకుమార్.

## భాస్కర విద్యా సంస్థల్లో ఘనంగా 25వ వార్షికోత్సవం




మొయినాబాద్ మార్చ్ 15 (నగర నిజం ) : విద్యార్థులు విద్యతో పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని అప్పుడే మంచి విజ్ఞానంలో ఉన్నత విద్యలో ముందుకువెళతారని తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ ఎడ్యుకేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఏ.నరేంద్రకుమార్ పేర్కొన్నారు. శనివారం రాత్రి మున్సిపల్ పరిధిలోని ఎన్కెపల్లి సమీపంలో గల భాస్కర విద్యా సంస్థల్లో 25వ వార్షికోత్సవాన్ని విద్యా సంస్థల కార్యదర్శి కృష్ణారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ ఎడ్యుకేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఏ. నరేంద్రకుమార్తో పాటు తెలంగాణ ఆంటి ఆర్కోటిక్స్ బ్యూరో ఐపీఎస్ అధికారి రూపేష్, ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల కమాండ్ ఇంటిలిజెన్స్ అధికారి మనోజ్ కూసంసింగ్లు పాల్గొని జ్యోతి ప్రజ్వాలన చేసి సిల్వర్ “జ్లీ వార్షికోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేంద్రకుమార్ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండడానికి మంచి ఆహారం తీసుకున్నప్పుడే ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోగలుగుతామని సూచించారు. ఇందుకు గాను స్వచ్ఛమైన పౌష్టికాహారం, సరిపడా నిద్ర, వ్యాయామం ఎంతో అవసరం అని తెలిపారు. ఉన్నత విద్యలో పట్టుదల, కృషి ఉంటే మీ భవిష్యత్తుకు బంగారు బీటలు వేసుకుంటారని తెలిపారు. ఉన్నత స్థాయిలో మిమల్ని చూడడానికి తల్లిదండ్రులు శ్రమిస్తున్న కష్టం ఎంతో విలువైందని వారి త్యాగ సమయాన్ని విద్యార్థులు నిరూపించాలని తెలిపారు. జేబీ విద్యా సంస్థల్లో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించడడం అభినందించారు. అనంతరం ఐపీఎస్ అధికారి సి.హెచ్.రూపేష్, ఆయా రాష్ట్రాల కమాండింగ్ అధికారి మేజర్ కూనన్సింగులు మాట్లాడుతూ విద్యార్థులలో క్రమ శిక్షణ ఎంతో అవసరం అన్నారు. తల్లిదండ్రులతో పాటు గురువులను గౌరవించినప్పుడే మీలో మంచి ఆలోచన శక్తి పెరుగుతుందని సూచించారు. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులందరూ మునుముందు మంచి భవిష్యత్తులో ఉంటూ ఇతరులకు సహాయపడేలా కృషి చేయాలని పేర్కొన్నారు. జేబీ గ్రూప్ విద్యా సంస్థల్లో అన్ని విధాల కళాశాలలు ఉండడం అభినందనీయమని అన్నారు. అనంతరం విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి కృష్ణారావు, బిఎంసీ డైరెక్టర్ దీపిక, ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ కృష్ణమాచారి, శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# అల్కాపూరి రోడ్ నెంబర్ 12లో “ఓరోడెంట్” డెంటల్ క్లినిక్‌లో మెరుగైన దంత వైద్య సేవలు





ఆర్కే పురం/నగర నిజం : ఆర్కే పురం డివిజన్ పరిధిలోని అల్కాపురి రోడ్ నెంబర్ 12 లో డాక్టర్ వై.సి కృష్ణ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఓరోడెంట్ డెంటల్ క్లినిక్ లో మెరుగైన డెంటల్ వైద్య సేవలు అందుబాటు ఫీజుతో చేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వై.సి కృష్ణ మాట్లాడుతూ మావద్ద అధునాతన పరికరాలతో అపార అనుభవంతో దంత సమస్యలకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. గత 15 ఏళ్ల నుండి ఇక్కడ దంత వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. లాభాపేక్షతో ఈ క్లినిక్ ను స్థాపించలేదని ఒక సోషల్ ఓరియెంటెడ్ గా అందుబాటు ఫీజుతో జెన్యూన్ ట్రీట్మెంట్ అందించేందుకు ఇక్కడ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ పరిసర ప్రాంత ప్రజలు మీకు ఏమైనా దంత సమస్యలు ఉంటే ఇక్కడ చికిత్స చేయించుకోగలరని కోరారు. మరిన్ని వివరాల కొరకు గూగుల్లో ఓరోడెంట్ డెంటల్ క్లినిక్ అని టైప్ చేస్తే పూర్తి వివరాలు తెలుస్తాయని అన్నారు. ఫోన్ ద్వారా అయితే 9618308638 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు. ఇక్కడ దంత వైద్య సేవలు చాలా ఓపికతో చాలా కేరింగ్ తో అపారమైన అనుభవంతో దంత వైద్య సేవలు చేస్తారని అక్కడ ట్రీట్మెంట్ తీసుకున్న పేషంట్స్ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# లయన్స్ క్లబ్‌అఫ్ హయత్‌నగర్ సెంటీనియల్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు





హయత్ నగర్/నగర నిజం: లయన్స్ క్లబ్ అఫ్ హయత్ నగర్ సెంటీనియల్ ఆధ్వర్యంలో, టి.జి.ఆర్ టి. సి సౌజన్యముతో హయత్ నగర్ బస్ స్టాండ్ లో శనివారం నాడు చలివేంద్రం ఏర్పాటు చేశారు. చలివెంద్రాన్ని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 320 ఎ గవర్నర్ లయన్ డాక్టర్. డి. కోటేశ్వర్ రావు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ప్రయాణికులకు, ఆర్.టి.సి సిబ్బందికి ఆయన మజ్జిగ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ చలివేంద్రంలో మూడు నెలల పాటు ప్రజలకు మజ్జిగ, త్రాగునీరు సరఫరా చేపడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్లబ్ ప్రెసిడెంట్ లయన్ సిహెచ్. త్రిలోక్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ క్లబ్ ద్వారా వరుసగా 8 వ సారి చలివేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు. అలాగే ఈ సంవత్సరం క్లబ్ తరుపున ప్రజలకు ఉపయోగపడే విధముగా అనాధలకు అన్నదానాలు, బ్లడ్ డొనేషన్ క్యాంప్, వికలాంగులకు ఫ్రీ బస్సు పాసుల పంపిణి, గవర్నమెంట్ స్కూల్ లో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫార్మ్ పంపిణి చేసామని తెలిపారు. ఆత్మీయ అతిధిగా విచ్చేసిన లయన్ జి.మహేందర్ కుమార్ రెడ్డి, ప్రత్యేక అతిధిగా విచ్చేసిన లయన్ మహేందర్ రెడ్డిని, టి.జి.ఆర్.టి.సి తరుపున డిప్యూటీ రీజియన్ మేనేజర్ బి.సుచరిత ను, హయత్నగర్ డిపో 1 మేనేజర్ విజయ్ ను క్లబ్ సభ్యులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ లయన్ జి. మల్లారెడ్డి, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ భగవాన్ రెడ్డి , లయన్ మాణిక్ రెడ్డి, లయన్ మల్లారెడ్డి,లయన్ వెంకట్ రెడ్డి, లయన్. హరీష్ రెడ్డి, లయన్ రాంరెడ్డి , లయన్ ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## ఆర్కే పురం రోడ్ నెంబర్ 2 లోని

# ప్రగతి స్కూల్లో ఘనంగా అన్యువల్ డే వేడుకలు





నాగోల్/నగర నిజం : ఆర్కే పురం రోడ్ నెంబర్ 2 లోని ప్రగతి స్కూల్లో శనివారం నాడు అన్యువల్ డే వేడుకలు ఎంతో అంగరంగ వైభవంగా జరిగాయి. ఇందులో భాగంగా విద్యార్థులు తమ నృత్య ప్రదర్శనలతో, స్కిట్స్ తో, సోషల్ అవేర్నెస్ ప్రోగ్రామ్స్ తో, కరాటితో అందరిని ఆకట్టుకున్నారు. సందడి చేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రగతి స్కూల్ చైర్మన్ రాజశేఖర్ అబ్బు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. మా స్కూల్లో చదువుతోపాటు పిల్లలకు సంస్కారం, జీవన విధానం గురించి బోధిస్తామని అన్నారు. సామాన్య ప్రజలకు అందుబాటు ఫీజుతో మెరుగైన విద్యను అందించడమే మార్గంగా ఈ స్కూల్ ను స్థాపించినట్లు పేర్కొన్నారు. అనంతరం స్కూల్ నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్సవంగా ఈ అన్వల్ డే వేడుకల్లో పాల్గొన్నారని వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ అన్యువల్ డేయే కాకుండా ప్రతి ఈవెంట్ ను కూడా ఎంతో ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. ఇదే ఉత్సాహంతో ప్రతి సంవత్సరం అన్వల్ డే వేడుకలు నిర్వహిస్తామని, ఇదే విధంగా ప్రతి సంవత్సరం ఇంతకంటే ఘనంగా నిర్వహిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. దాదాపుగా అన్యువల్ డే వేడుకల్లో దాదాపుగా 70 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు. అన్యువల్ డే వేడుకులను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ వై. ప్రభాకర్ రావు, హెచ్.ఆర్ కస్తూరి, అడ్మిన్స్ రాధిక, సోలోమన్, శ్రీ నిత్య, తదితర టీచర్లు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# బావ ప్రకటన స్వేచ్ఛ అంటే ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం కాదు

### జిహెచ్ఎంసి ఫోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి

### కేసులు నమోదు చేసిన సరూర్ నగర పోలీసులు



దిల్‌సుఖ్‌నగర్,మార్చి 15 (నగర నిజం)సోషల్ మీడియా ఫ్లాట్ ఫార్మ్ ఇన్స్టాగ్రామ్,ఫేస్ బుక్,యూట్యూబ్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తుల పై జిహెచ్ఎంసి ఫోర్ లీడర్,లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి సరూర్ నగర పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.కొంతమంది బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్ఫ్లూన్సులర్, యూట్యూబ్ చానల్స్ చెందిన వ్యక్తులు వల్గర్టిని ప్రమోట్ చేస్తూ సమాజం ప్రభావితం చేసేలా కొంత మంది యూట్యూబ్ ఛానల్ ప్రవర్తిస్తున్నారని వాళ్ళ పద్ధతి మార్చుకోవాలని కార్పొరేటర్ హెచ్చరించారు. కేటీఆర్ తన కుటుంబ సభ్యులకు ఇదే వల్గర్టిని నేర్పుతున్నారా అంటూ ప్రశ్నించారు.బావ ప్రకటన స్వేచ్ఛ అంటే వల్గర్టిని ప్రమోట్ చేయడం కాదని రీసెంట్ గా సుప్రీంకోర్టు రణబీర్ ఆహ్లాబాదియా కేసు లో స్పష్టం చేసిందని ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి బాధ తో ఈరోజు అసెంబ్లీలో మాట్లాడడం జరిగిందని ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం సరైన పద్ధతి కాదని ఇప్పటికైనా అలాంటివారు తమ పద్ధతి మార్చుకోవాలని సూచించారు.పార్టీలపరంగా మాట్లాడుకోవాలి తప్ప ఇంట్లో ఉండే కుటుంబ సభ్యులను తిట్టడం మంచి పద్ధతి కాదంటూ హెచ్చరించారు. సమాజాన్ని మార్చవలసిన రాజకీయ నాయకులే సమాజాన్ని భ్రష్ట పట్టిస్తే ఇంకెవరు బాధ్యత తీసుకుంటారంటూ ఆవేదన వ్యక్తం చేశారు.కేటీఆర్ ఇలాంటి వాటికి ఇక నుండి అయినా దూరంగా ఉండాలని కోరారు.రూపేష్ సిద్దిపేట, @mimsameer0393,@macha_naku_nen_thopu_ra 286/2025 352(2),352, 66(E),67,15 సెక్షన్ కింద సరూర్ నగర పోలీసులు కేసులు నమోదు చేశారు.




NN
NEWS
నగరనిజం